# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 3, జనవరి 2025 | 16 పేజీలు


## టీచర్ అవతారమెత్తిన కలెక్టర్



8లో.. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



# ఉపాధి హామీ పథకంలో.. జల సంరక్షణ పనులకు ప్రాధాన్యత

పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుతో ఎంతోమంది పేద కూలీలకు ఉపాధి కలుగుతుంది. 2005లో అప్పటి కేంద్ర ప్రభుత్వము ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. గ్రామాల్లో ప్రతి సంవత్సరం నూతన పనులు చేపడుతుండడంతో గ్రామాల్లో ప్రజలు, రైతుల సమస్యలు పరిష్కరించబడుతున్నాయి. పథకము సత్ఫలితాలను సాధిస్తుండడంతో కొత్త పనులకు శ్రీకారం చుడుతున్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, మార్చి నెలలో ఉపాధి పథకం కింద పనులు ప్రారంభమవుతాయి. వేసవి కాలం మొత్తం పనులు ముమ్మరంగా కొనసాగుతాయి. వర్షాకాలం ప్రారంభం కాగానే ఉపాధి పనులు నిలిపివేస్తారు. ఈ క్రమంలో గ్రామాల్లో వివిధ రకాల పనులు కూలీలతో చేయిస్తుండడంతో పరిష్కారం అవుతున్నాయి.



- వ్యవసాయ క్షేత్రాల్లో నీటి నిల్వ కుంటలు
- ఇంకుడు గుంతల నిర్మాణం
- భవిష్యత్తు తరాలకు మేలు జరిగేలా చర్యలు
- ప్రణాళికలు సిద్ధం చేసిన అధికారులు

2లో..

## ఉల్లంపల్లి రోడ్డుకు గ్రహణం వీడేదెప్పుడు?



8లో..

### పదేళ్ళ పాలనలో ప్రజాప్రతినిధులు చేసిందేమిటి ?

### ఏండ్ల తరబడి ఎదిరి చూపులు, ఎమ్మెల్యేలు మారుతున్నారు

చిగురుమామిడి, ప్రభాతవార్త : చిగురుమామిడి మండలం లోని ఉల్లంపల్లి గ్రామం తారు రోడ్డు విషయంలో వివక్షకు గురి అవుతుందా అంటే అవుననే అంటున్నారు గ్రామస్థులు. సంవత్సరాలు మారుతున్నాయి, ఎంతో మంది ఎమ్మెల్యేలు, మండల, గ్రామ ప్రజాప్రతినిదులు మారుతున్నారు కానీ రోడ్డు విషయంలో ఎవరు పట్టించుకోవడం లేదని, ఎన్నికల సమయంలో మాత్రం గ్రామానికి వచ్చి మాయ మాటలు చెప్పి, ప్రేమను వొలక బోసి గెలిచి గద్దెనెక్కి రోడ్డు విషయాన్ని పక్కన పెట్టడం పరిపాటి అయిందని అంటున్నారు. ఇక మండలానికి పెద్ద దిక్కు అయిన ఉన్నత ప్రజాప్రతినిధులు ఎంపిపి, జడ్పీటీసీ లు కూడా ఉల్లంపల్లి రోడ్డు విషయంలో పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామ యువకులు అంటున్నారు. గత 2022-23లో మాజీ ఎమ్మెల్యే ఆగమేఘాల మీద శిలాఫలకం వేసి చేతులు దులుపుకున్నారు.

## ప్రజలకు గ్రామస్థాయిలో ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గ్రామ పంచాయతీల పని తీరుపై కలెక్టర్ సమీక్ష



16లో..

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త : ప్రజలకు గ్రామస్థాయిలో ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో గ్రామ పంచాయతీల పని తీరుపై కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే, జాతీయ ఉపాధి హామీ పనులు, గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ, డంపింగ్ యార్డ్, విద్యుత్ సరఫరా పనులు, గ్రామ పంచాయతీ ఎన్నికల సన్నద్ధత వంటి పలు అంశాలపై కలెక్టర్ సుదీర్ఘంగా...

## పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అందించేలా గురుకులాల నిర్వహణ

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త: పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అందించేలా జిల్లాలోని గురుకులాలు , సంక్షేమ హాస్టల్స్ కేజీబీ వీలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అధికారులను అదేశించారు.



16లో..

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

# ఉపాధి హామీ పథకంలో.. జల సంరక్షణ పనులకు ప్రాధాన్యత

**మొదటి పేజి తరువాయి..**

పనులు ప్రారంభించే ముందు గ్రామసభలు నిర్వహించి ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నత అధికారులకు అనుమతి నిమిత్తం ప్రతిపాదనలు పంపి ఆ తర్వాత పనులు మంజూరు కాగానే ఒక్కటొక్కటిగా గ్రామాల్లో చేపట్టడం సర్వసాధారణం. జాబ్ కార్డు కలిగిన కూలీలంతా ఈ పనుల్లో భాగస్వామ్యమై ప్రభుత్వము నిర్ణయించిన నిబంధనల ప్రకారం వేతనాలను పొందుతున్నారు. ప్రతి సంవత్సరం కొత్త పనులు చేపడుతున్న మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కొత్త పనులు చేపట్టేందుకు అధికారులు నిర్ణయించారు. జల సంరక్షణ పథకంలో భాగంగా గ్రామాల్లోని కూలీలతో పలు పనులు చేపట్టేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు. జిల్లా వ్యాప్తంగా 202526 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పనులపై గ్రామ సభలు కూడా పూర్తి చేశారు. గ్రామ సభల్లో చేపట్టే పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి మంజూరుకు అధికారులకు పంపారు. ఈ నేపథ్యంలో భూగర్భ జల సంరక్షణ పనులకు అధిక ప్రాధాన్యత ఇచ్చేలా ప్రణాళికలను అధికారులు సిద్ధం చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 1218 గ్రామపంచాయతీలు ఉండగా అందులో కరీంనగర్ జిల్లా లో 320 గ్రామపంచాయతీలు, పెద్దపల్లి జిల్లాలో 261 గ్రామపంచాయతీలు, జగిత్యాల జిల్లాలో 382 గ్రామపంచాయతీలు రాజన్న సిరిసిల్ల జిల్లాలో 255 గ్రామపంచాయతీలు కలిగి ఉన్నది అయితే కరీంనగర్ జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద1,47,571 జాబ్ కార్డులు, జగిత్యాల జిల్లాలో 1,81,007 జాబు కార్డులు, పెద్దపల్లి జిల్లాలో 1,21,174 జాబ్ కార్డులు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 1,05,953 జాబ్ కార్డులు కలిగి ఉండి జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్నారు.

నీటిని పొదుపు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. వేసవిలో భూగర్భ నీటిమట్టం అడుగంటుతుంది. దీంతో తాగు సాగునీటి సమస్య ఏర్పడుతుంది. బోర్లు, బావుల్లో కూడా నీటిమట్టం అడుగంటడంతో తాగునీటి సమస్య ప్రజలు ఎదుర్కొంటున్నారు. తాగునీటి సమస్య నుండి ప్రజలను గట్టెక్కించేందుకుగాను కేంద్ర ప్రభుత్వం జల సంరక్షణ పథకాన్ని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అమలు చేసేందుకు నిర్ణయించి మార్గదర్శకాలను సైతం జారీ చేసింది. ఇప్పటికే గ్రామాలు, పట్టణాల్లో ఇంకుడు గుంతల నిర్మాణం చేస్తున్నారు. నీరు రోడ్లపై వృధాగా ప్రవహించకుండా ఇంకుడు గుంతలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. అంతేకాకుండా వర్షపు నీరు ఇంకుడు గుంతల్లో ఇంకిపోవడంతో భూగర్భ జలాలు వృద్ధి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో వ్యవసాయ క్షేత్రాల్లో కూడా నీటి నిల్వ కుంటలు నిర్మించేందుకు జల సంరక్షణ పథకం కింద అమలు చేయనున్నారు. ఈ సంవత్సరం నీటి నిల్వ కుంటలు చేపట్టనున్నారు. ఈ మేరకు అధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. అంతేకాకుండా చేతిపంపుల వద్ద గృహాల్లో వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణం చేసేందుకు నిర్ణయించారు. ఖాళీ స్థలాల్లో చిన్నచిన్న కందకాల నిర్మాణము చేపట్టనున్నారు. అవసరమైన ప్రాంతాల్లో చిన్న కుంటలు నిర్మించనున్నారు. ఈ పనుల్లో ప్రజలందరినీ భాగస్వామ్యం చేస్తూ సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారు. ఉపాధి పథకం కింద చేపట్టే ఈ పనులు భావితరాలకు ఉపయోగపడేలా ఉండాలని అధికారులు భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ప్రయోజనం కలగాలని ఉద్దేశంతో ఈ ఏడాది కొత్త పనులకు శ్రీకారం చుట్టింది. వర్షపు నీటిని వృధా కానివ్వకుండా నిల్వ చేసేందుకు చేస్తున్న కృషిలో భాగంగానే కొత్త పనులు ప్రారంభిస్తున్నారు. జల సంరక్షణ పథకంలో భాగంగా తెలంగాణ సంబరాల సందర్భంగా పనులను అధికారులు కేటాయించారు. ఒక్కొక్క మండలానికి ఐదు ఫారం ఫండ్స్, ఒక్కొక్క మండలానికి రెండు చొప్పున బోర్వెల్ రీఛార్జి స్ట్రక్చర్స్, మండలానికి ఒక చెక్ డ్యాం, మండలానికి రెండు చొప్పున రాకు పిల్ డ్యాములు, మండలానికి ఒకటి చొప్పున ఓపెన్ వెల్ కేటాయించారు. వీటిని నిర్మాణానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. కేటాయించిన పనులన్నీ పూర్తిచేసేలా అధికారులు, ఉపాధి సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. ఆయా జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లు , ఉపాధి పథక సిబ్బంది సమావేశాలు నిర్వహిస్తూ ఈజిఎస్ పనులు సత్వరమే చేపట్టి పూర్తిగా వించాలని సూచిస్తున్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పారదర్శకత ఉండాలని సూచిస్తున్నారు. క్షేత్రస్థాయిలో కూడా అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కొత్త పనులు చేపడుతుండడంతో గ్రామాలకు మహర్దశ కలగడంతో పాటు ఎంతోమంది కూలీలకు ఉపాధి కలుగుతుంది.

# నూతన ఒరవడికి శ్రీకారం

## - జిల్లా సమగ్రాభివృద్ధిలో ప్రతిఒక్కరూ తోడ్పాటునందించాలి

## - జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

నూతన సంవత్సరంలో ప్రతిఒక్కరూ జిల్లా సమగ్రాభివృద్ధిలో తోడ్పాటునందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆకాంక్షించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్‌సింగ్‌లు, వివిధ శాఖల జిల్లాఅధికారులు, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, తహసీల్దార్ లు, వివిధ సంఘాల బాధ్యులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు తదితరులందరూ కలిసి జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు కలగాలని, ఆయురారోగ్యాలతో చేపట్టే ప్రతీపనిలో విజయవంతం కావాలని కోరుకుంటున్నానని వెల్లడించారు. ఈఏడాది మరింత మెరుగైన అభివృద్ధికి కృషి చేస్తామని, జిల్లా అభివృద్ధికి అందరూ సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు దుప్పట్లు, నోటుబుక్కులు, పెన్నులఅందజేత నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. తన వద్దకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారినుంచి పుష్పగుచ్ఛాలు, స్వీట్‌లకు బదులుగా దుప్పట్లు, నోటుపుస్తకాలు, పెన్నులు, జామెట్రీ బాక్సులను స్వీకరించారు. ముందుగానే కలెక్టర్ పిలుపునివ్వడంతో విశేషస్పందన లభించింది. ఈ మేరకు క్యాంపు కార్యాలయానికి వచ్చిన వారంతా ఆయా వస్తువులతో పెద్దఎత్తున వెల్లువలా తరలి వచ్చారు. వారందరి నుంచి స్వీకరించిన ఆవస్తువులను సంక్షేమ పాఠశాలలు, వసతిగృహాల విద్యార్థులకు పంపిణి చేయవలసిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు అండగా నిలబడిన వారందరికీ జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ ఆర్డీవో వెంకన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్‌నాయక్, బీసీ సంక్షేమఅధికారి రవీందర్, జీసీడీఓ గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

## గెజిటెడ్ అధికారి మెంబర్‌షిప్ డ్రైవ్‌ను పూర్తిచేయాలి

**మహబూబాబాద్ టౌన్, జనవరి 2, ప్రభాతవార్త:**

గెజిటెడ్ అధికారి మెంబర్‌షిప్ డ్రైవ్- 2025ను పూర్తిచేయాలని జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం అన్నారు. గురువారం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ రఫి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఖాళీగా ఉన్న పోస్టులను నామినేటేడ్ పద్ధతిలో ఎగ్జిక్యూటివ్ కమిటీ తీర్మాణంమేరకు గూడూరు సిడిపివోగా పనిచేస్తున్న నీలోఫర్ హాజ్మి ఉపాధ్యక్షురాలిగా, ప్రభుత్వ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్న డిపి గణేష్‌ను ఆర్గనైజింగ్ సెక్రటరీగా, గూడూరు ప్రభుత్వ కాలేజ్‌లో పనిచేస్తున్న చిట్టిబాబును ఆఫీస్ సెక్రటరీగా ఏకగ్రీవంగా నామినేట్ చేయడం జరిగిందన్నారు. అనంతరం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలంగాణ గెజిటెడ్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గెజిటెడ్ అధికారులందరూ నూతన సంవత్సరంలో కష్టపడి పనిచేసి తెలంగాణ రాష్ట్రంలో జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచాలన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌ను, జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్‌ను, అధనపు కలెక్టర్‌ను, జిల్లా డియంహెచ్‌వోను, జిల్లా పంచాయతీ అధికారిని, జిల్లా ముఖ్య ప్లానింగ్ అధికారిని మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ప్రసాద్, సహ అధ్యక్షుడు శ్రీనివాస్, కోశాధికారి రాజశేఖర్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## ప్రతిరోజు ప్రభుత్వ హాస్టల్లను పర్యవేక్షించాలి : కలెక్టర్



**నెల్లికుదురు/నర్సింహులపేట,జనవరి 2, ప్రభాతవార్త**

మండలాల్లోని అన్ని సంక్షేమ హాస్టల్లు,గురుకులాలు, కేజీబివి, ప్రభుత్వ పాఠశాలను రెవిన్యు అధికారులు ప్రతిరోజు పర్యవేశించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ రెవిన్యు అధికారులకు సూచించారు. గురువారం రెవిన్యు సిబ్బంది ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌ను మర్యాధ పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పుష్పగుచ్చాలకు బదులు హాస్టల్ విద్యార్ధులకు ఉపయోగపడే చలి రగ్గులను రెవిన్యుశాఖ ఆధ్వర్యంలో అందచేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్‌లు నెల్లికుదురు కోడిచింతల రాజు, నర్సింహులపేట చప్పిడి నాగరాజుడిప్యుటి తహాశీల్దార్‌లు తరంగిణి, సంజీవతోపాటు పలువురు రెవిన్యు సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజవర్గానికి నిధులు కేటాయించాలి

**నర్సింహులపేట, జనవరి 2, ప్రభాతవార్త**

డోర్నకల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందించడానికిగాను అధిక మొత్తంలో నిధులు కేటాయించాలని కోరుతూ నూతన సంవత్సరంను పురష్కరించుకుని సిఎం రేవంత్‌రెడ్డిని, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్‌రెడ్డితో కలిసి డోర్నకల్ శాశనసభ ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ డా.రామచందర్‌నాయక్ సకుటుంభ సమ్మెతంగా కలుసుకుని పుష్పగుచ్చాన్ని అందచేసి శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు.

## మామిడి ఎగుమతుల్లో పోటీ పడాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**జనవరి 2, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్:**

మామిడి సాగులో ఆధునిక పద్ధతులు పాటించి అధిక ఉత్పత్తులు సాధించి ఎగుమతుల్లో పోటీ పడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. గురువారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వర్ధన్నపేట మండలం దమ్మన్నపేటలో శుక్రవారం జరిగే మామిడి రైతుల అవగాహన కార్యక్రమంపై పండ్ల మార్చంటస్, మార్కెటింగ్ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులతో జరిగిన సన్నాహక సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిలాలోని ముఖ్యంగా వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి మండలాల్లో మామిడి పంట పండించే రైతులు ఉన్నందున నాణ్యమైన సాగు పొందేలా వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవనాల అధికారుల ద్వారా రైతుల్లో చైతన్యం కల్పించాలన్నారు. మామిడిలో నాణ్యత ప్రమాణాలు పెంపొందించడం మరియు ఎగుమతికి ఉండే విధంగా పాటించవలసిన యాజమాన్య పద్ధతుల పై సదస్సులో శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పించనున్న దృష్ట్యా మామిడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొనెలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, ఏ ఎం సి కార్యదర్శి నిర్మల, హార్టికల్చర్ అధికారి రాకేష్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఫ్రూట్ మార్చంట్ అధ్యక్షులు వెల్ది సాంబయ్య, ట్రడర్స్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాలను నిర్దేశించుకొని అభివృద్ధిని వేగవంతం చేయాలి

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

నూతన సంవత్సరంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ ఆకాంక్షించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, తదితరులు జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..అధికారులు లక్ష్మాలను నిర్దేశించుకుని అభివృద్ధిని వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలతో మమేకమవుతూ సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు బోకేలు, పుష్ప గుచ్ఛాలకు బదులుగా విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, పరీక్ష ప్యాడ్స్ ఇవ్వాలన్న జిల్లా కలెక్టరన సందేశం స్ఫూర్తిని నింపింది. తనకు అభినందనలు తెలిపేందుకు వచ్చే వివిధ శాఖల అధికారులు, ఇతరులు బోకేలు, పూలదండలు తేవొద్దని, నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు వంటివి అందించి పేద విద్యార్థులకు చేదోవాదోడుగా నిలవాలని సూచన మేరకు జిల్లా కలెక్టర్‌ను కలిసేందుకు వస్తున్న అన్ని వర్గాల వారు నోట్ పుస్తకాలు విద్యా సామాగ్రిని అందజేశారు. త్వరలోనే విద్యార్థులకు పంపిణీ చేసేందుకు కలెక్టర్ చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదనపు కలెక్టర్‌లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ఉద్యోగ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూముల సర్వే పటిష్టంగా జరిగేందుకు చర్యలు

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పరిపాలనలో భాగంగా సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖ నిర్వహించే భూముల సర్వే పటిష్టంగా జరిగేందుకు అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సర్వే ల్యాండ్ రికార్డు శాఖకు ఆధునిక పరికరాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఆధునీకరణ, జిల్లాలో నిర్వహించే భూముల సర్వే నాణ్యత నైపుణ్యం పెంపుదలకు సర్వే శాఖకు ఒక డిజిపిఎస్, 6 రోవర్‌లను అందించడం జరిగిందని, వీటిని వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు త్వరిత గతిన అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీఓ గంగయ్య, అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, డిఐ గణపతి, తహాశీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



## హాస్టల్ పిల్లల కోసం 35 దుప్పట్ల అందజేత

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



జిల్లాలోని ప్రభుత్వ హాస్టల్స్‌లో చదివే పిల్లల కోసం 35 దుప్పట్లను పంచాయతీ శాఖ అందించిందని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను జిలా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య ఆధ్వర్యంలో డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా పది వేల రూపాయల విలువజేసే 35 దుప్పట్లను జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో డివిజనల్ పంచాయతీ అధికారి మండల పంచాయతీ అధికారుల బృందం హాస్టల్స్‌లో చదివే పిల్లలకు అందించాలని కోరుతూ కలెక్టర్‌కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజనల పంచాయతీ అధికారులు వేణుగోపాల్, సతీష్, మండల పంచాయతీ అధికారులు సుదర్శన్, సమ్మిరెడ్డి, అనిల్ రెడ్డి, రమేష్, వేణు మాధవ్, షబ్బీర్ పాషా, ఆరిఫ్ పాషా, ఫయాజ్ అలీ, కిరణ్, గోవర్ధన్, ఉమేష్, శేషయ్య, సూరి, భాస్కర్ తదితరులున్నారు.

## జమ్మికుంట వైకుంఠ ధామానికి మహర్దశ

**– 50 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు**

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని వైకుంఠ ధామానికి మహర్దశ వచ్చింది. పట్టణంలో గల వైకుంఠధామానికి రూ. 50 లక్షల నిధులతో అభివృద్ధి పనులను గురువారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాలకవర్గం ఏర్పడినప్పటి నుండి సిసి రోడ్లు, డ్రైనేజీలు, మురికి కాలువలు, స్మశాన వాటికలు అన్ని రకాలుగా అభివృద్ధి పనులు చేశామని ఆయన తెలిపారు. అంతేకాకుండా ప్రతి వార్డులో తమ కౌన్సిలర్లు అందరూ నాడు నేడు అనే విధంగా ప్రతి ఒక్కరూ తమ వార్డుల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. అనాథ శవాలు గాని, సొంత ఇల్లు లేని వారు గాని, వారి కార్యక్రమాలు పూర్తి అయ్యే వరకు ఇక్కడే అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. అదే విధంగా ప్రైవేటుపరమైన ఈ యొక్క స్మశాన వాటికను మున్సిపల్ వారికి అప్పగించిన డాక్టర్ రాజేశ్వరయ్య, చందా విశ్వనాథం ఇందులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్, స్థానిక కౌన్సిలర్ భోగం సుగుణ, కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, గాజుల భాస్కర్, దిడ్డి రాము, బీఆర్ఎస్ నాయకులు బచ్చు శివ శంకర్, భోగం వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎం, మంత్రికి సిఐటియు వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యలపై ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సిపిఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి నాయకత్వంలో సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ సలహాదారు భూపాల్, రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి మంద నరసింహా రావు, ఉపాధ్యక్షులు మేదరి సారయ్యలు గురువారం వినతి పత్రాన్ని సమర్పించారు. సొంతింటి పథకం అమలు వల్ల అటు యాజమాన్యానికి, ఇటు ప్రభుత్వానికి ఎలాంటి భారం పడకుండా అమలవుతుందనే విషయాన్ని వివరించడంతో సానుకూలత వ్యక్తం చేసి త్వరలో ఈ విషయంపై యూనియన్‌తో మరొక సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతి అందించిన వారిలో నాయకులు ఎస్.వెంకటస్వామి, అల్లి రాజేందర్, గుట్ల బాలాజీ, అంబాల శ్రీనివాస్, ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, ఎస్‌కె గౌస్, ఈద వెంకటేశ్వర్లు, రాంప్రసాద్, కుంట ప్రవీణ్ కుమార్, రవి కుమార్, శ్రీనివాస్, విజయగిరి శ్రీనివాసులు తదితరులున్నారు.

## పెండింగ్ బిల్లుల పై ఎమ్మెల్సీ కవిత కు వినతి పత్రం

బోయినిపల్లి, ప్రభాత వార్త:



గురువారం హైదరాబాద్‌లో బంజారాహిల్స్‌లో ఎమ్మెల్సీ కవిత నివాసంలో బోయినిపల్లి మండల నాయకులు కలిసి సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లుల పోరాటానికి భవిష్యత్తులో తీసుకునే కార్యక్రమాలకు తమ మద్దతు కావాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ రాష్ట్ర సర్కార్ ఏర్పడి సంవత్సరం గడిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటికి సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా కక్ష సాధింపు చర్య సాగిస్తున్నారుని, భవిష్యత్తులో గ్రామాలలో ప్రజల మద్దతు కూడగట్టుకొని, వివిధ ప్రజా సంఘాల, వివిధ పార్టీల, వివిధ సంఘాల, సామాజిక ఉద్యమకారుల మద్దతుతో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నమనేని స్వయంప్రభ, జిల్లా అధ్యక్షులు దుమ్మ అంజయ్య, ప్రధాన కార్యదర్శి తాడేపు ఎల్లం, సలహాదారులు బొజ్జం మల్లేశం, మల్యాల దేవయ్య, కోశాధికారి వన్నమనేని వంశీకృష్ణ రావు, కార్యదర్శులు గాండ్ల సుమతి, పోపు పరుశురాం, ఏనుగుల కేశవరావు, తాడేపు జ్యోతి, కట్కూం మల్లేశం, చిందం రమేష్, గుంటి శంకర్, గుడ్ల శ్రీనివాస్, తంపుల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## మహిళను మోసం చేసి డబ్బులు తీసుకున్న వ్యక్తి రిమాండ్

**-వివరాలు వెల్లడించిన వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలం అచ్చన్న పల్లి గ్రామానికి చెందిన మాదాసు మంజుల ఇచ్చిన ఫిర్యాది మేరకు తమకు తెలియకుండ తమ అకౌంట్ లోని డబ్బుల ను మోసపురితం గా తన అకౌంట్ లోకి మార్చుకున్న అచ్చన్న పల్లి గ్రామానికి చెందిన లక్కో మధు వేములవాడ రూరల్ మండలం అచ్చనపల్లి గ్రామానికి చెందిన మాదాసు మంజుల పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి లక్కో మధు ను రిమాండ్ కు పంపినట్లు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. గురువారం సీఐ మీడియాతో మాట్లాడుతూ అచ్చన్నపల్లి గ్రామానికి చెందిన మాదాసు మంజుల కొడుకు మాదాసు విజయ్ బ్రతుకు దెరువు కోసం మస్కట్ దేశం వెళ్లి అక్కడే 13072024 రోజున ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు. తర్వాత మృతదేహాన్ని మంజుల మరిది పులి ప్రసాద్ ఇండియా కి తీసుకొని వచ్చాడని తెలిపారు. కాగా అక్కడి కంపెనీ వారు ఇన్సూరెన్స్ డబ్బులను సెప్టెంబర్ నెలలో మంజుల అకౌంట్ లో వేయగా తేదీ 16112024 రోజున తమ గ్రామానికి చెందిన లక్కో మధు మంజుల ను వేములవాడ లోని ఎస్ బి ఐ బ్యాంకు కి తీసుకొని వచ్చి ఖర్చుల నిమిత్తం డబ్బులు డ్రా చేసి ఇస్తాను అని లక్ష రూపాయలు బ్యాంకు నుండి తీసి ఇచ్చాడని అలాగే కొన్ని పేపర్ల మీద సంతకాలు తీసుకొని పెట్టుకున్నట్లు తెలిపారు. అనుమానం వచ్చిన మంజుల తన అకౌంట్ ని చెక్ చేసుకోగ రెండు లక్షల యాభై వేలు రూపాయలు లక్కో మధు అకౌంట్ లోకి వెళ్ళినాయని బ్యాంకు అధికారి తెలపగ మధు ని అడిగేసరికి నీ కొడుకు శవం మస్కట్ నుండి తీసుకొని రావటం కోసం ఖర్చుల నిమిత్తం తీసుకున్నానని చెప్పాడని సీఐ వివరించారు. అయితే తమకు తెలియకుండా మోసపురితం గా అకౌంట్ నుండి డబ్బులు తన అకౌంట్ లోకి పంపుకున్నాడు అని తన కొడుకు శవం మస్కట్ నుండి తీసుకొని రావటం లో లక్కో మధు ఏమి చేయక పోగా మోసపురితం గా డబ్బులు తీసుకున్నాడని మంజుల వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం లక్కో మధు ను రిమాండ్ కు తరలించినట్టు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

గొల్లపల్లి ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల కేంద్రంలోని నల్లగుట్ట మూల మలుపు వద్ద గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహనదారుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం శంకర్రావుపేట గ్రామానికి చెందిన రోడ్డ సత్తయ్య గొల్లపల్లి వైపు నుంచి జగిత్యాల వైపుకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మూల మలుపు వద్ద ఆగి ఉన్న ట్రాలీ కి ద్విచక్ర వాహనం ఢీకొని కింద పడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రుడిని అంబులెన్స్ లో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## బిజెపి పోలింగ్ బూత్ కమిటీ నియామకం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ఇందిరానగర్‌లోని 221వ పోలింగ్ బూత్‌లో బిజెపి పోలింగ్ బూత్ కమిటీని గురువారం నియమించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా సంస్థాగత ఎన్నికల సహాయ అధికారి క్యాతం వెంకట రమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా బూత్ కమిటీని ఎంపిక చేశారు. పోలింగ్ బూత్ అధ్యక్షునిగా దండు సాయి పవన్‌ను, కార్యదర్శిగా ప్రభాకర్‌తోపాటు 30 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. బిజెపి మరింత బలోపేతం చేయడంలో భాగంగా కమిటీలను నియమిస్తూ, బిజెపి అభ్యర్థులను స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో గెలిపించేందుకు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కోడూరు రమేష్, ఒరగొండ అపర్ణ, దండు సాయి పవన్, ప్రభాకర్, రాహుల్, మహేందర్, అంజలి, సుమంత్, పద్మ తదితరులున్నారు.

# అంకితభావంతో పని చేసి ఆపరేషన్ స్మైల్ 11ను విజయవంతం చేయండి

**-అంకితభావంతో పని చేసి ఆపరేషన్ స్మైల్ 11ను విజయవంతం చేయండి**
**- బాల కార్మిక వ్యవస్థను రూపు మాపుదాం**
**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.



ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ 11ను ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేసి విజయవంతం చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ వివిధ డిపార్ట్‌మెంట్ అధికారులను కోరారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో పోలీసు కమిషనర్ అధ్యక్షతన వివిధ ప్రభుత్వ శాఖలతో నిర్వహించిన సమన్వయ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ 11లో పాల్పంచుకొంటున్న ఒక్క అధికారి ముగ్గురు పిల్లలను రెస్క్యూ చేయాలని కోరారు. ప్రతీ ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యమైందని, దానిని అనుభవించటం ప్రతీ పౌరుని హక్కని అన్నారు. కానీ క్షణికావేశంలో పిల్లలు తొందరపాటులో చిన్న చిన్ని విషయాలకే తల్లిదండ్రులను విడిచి ఇంటికి దూరంగా ఉంటున్నారని, ఈ అవకాశాన్ని ఆసరాగా తీసుకొని కొందరు వారిని ప్రమాదకర పనుల్లో వారితో పనులు చేయిస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని, అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తప్పిపోయిన పిల్లలను వెతికి దర్పణ్ అప్లికేషన్ ద్వారా వారిని గుర్తించి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచి, తిరిగి తల్లిదండ్రుల వద్దకు చేర్చి వారి శోకాన్ని తీరాలని అన్నారు. బిక్షాటన చేస్తున్న వారిని గుర్తించి, బాల కార్మికులను గుర్తించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఇవ్వడానికి చైల్డ్ హెల్ప్‌లైన్‌కు చెందిన 1098, 112 నెంబర్ల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. ప్రతీ పోలీస్ డివిజన్ స్థాయిలో ఒక సబ్ ఇన్‌స్పెక్టర్‌తోపాటు ఒక మహిళా పోలీసు అధికారి, నలుగురు సిబ్బంది, వివిధ డిపార్ట్‌మెంట్‌ల అధికారులతో నెల రోజుల పాటు ఇదే పనిపై ఇటుక బట్టీలు, వివిధ రకాల పరిశ్రమలు, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, ట్రాఫిక్ జంక్షన్లు క్షుణ్ణంగా పరిశీలించి కుటుంబాలకు దూరంగా ఉంటున్న పిల్లలను గుర్తించాలని అన్నారు. స్కూల్‌కు వెళ్లకుండా వివిధ కారణాల వల్ల డ్రాపౌట్ అయిన పిల్లల తల్లిదండ్రులకు నచ్చ చెప్పి తిరిగి వారిని పాఠశాలలకు పంపే ఏర్పాటు చేసి వారికి కొత్త జీవితాన్ని ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, ఎసిపి మల్లారెడ్డి, ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు, ఎస్ఐ రాజేష్, శైలజ, లచ్చన్న, శరణ్య, సిడబ్ల్యూసి చైర్మన్ శ్రీధర్, డిఎం అండ్‌హెచ్ఓ అన్నప్రసన్న కుమారి, లేబర్ ఆఫీసర్ హేమలత, సత్యనారాయణ, డిసిపిఓ కమలాకర్, ఆనంద్, పిఓ జితేందర్, డిఈఓ సెక్టర్ ఆఫీసర్ సత్యనారాయణ మూర్తి, అజీముద్దీన్ దబీర్, సంజీవయ్య, లీగల్ ప్రొబేషనరీ ఆఫీసర్ రజిత, చైల్డ్ లైన్ ఉమాదేవి, రమాదేవి, ప్రవీణ్ కుమార్, సిడబ్ల్యూసి మెంబర్ శ్యాం సుందర్, సుమలత, సబ్ డివిజనల్ ఇన్‌ఛార్జి, టీం సభ్యులు తదితరులున్నారు.

# కోరుట్ల వార్త



## ధర్మమార్గాన్ని సూచించేందుకు వేదాలు

కోరుట్ల, ప్రభాతవార్త



మానవ జీవన విధానానికి, వికాసానికి అవసరమైన ధర్మమార్గాన్ని చూపించేవే వేదాలని డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ అన్నారు. పట్టణంలోని వాసవీ కళ్యాణ భవనంలో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో అష్టాదశ పురాణ ప్రవచన జ్ఞాన మహాయజ్ఞంలో భాగంగా బ్రాహ్మవైవర్త పురాణ సప్తాహంలో భాగంగా ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ పాశ్చాత్య సంస్కృతీ మోజులో పడి ఆధునిక జీవనానికి అలవాడు పడిన మనందరికీ వేదవ్యాసుని పురాణాలే పుణ్య మార్గాలన్నారు. బ్రహ్మవైవర్త మహాపురాణంలోని గణపతి అవతార విశేషాలను స్వామీజీ వివరించారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్ష, కార్యదర్శులు మంచాల జగన్, బట్టు హరికృష్ణ, నాయకులు శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, రాచమడుగు శ్రీనివాస్‌రావు, వనపర్తి చంద్రం, చలిగంటి వినోద్, బోగ శ్రీధర్, పిన్నంశెట్టి భానుమూర్తి, మంచాల రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప శబరిమల యాత్ర బస్ బుకింగ్

కోరుట్ల, ప్రభాతవార్త



టీజీఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో మేనేజర్ కార్యాలయంలో పట్టణంలోని కంఠేశ్వర సేవా సమితి సాయిరాం గురుస్వామి, వెంకటేశ్వర్‌రావు, శంకర్‌గౌడ్ స్వాములు వారి బృందం సభ్యులు టీజీఎస్ ఆర్టీసీ శబరిమల యాత్రకు బస్సును బుక్ చేయించుకున్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ శబరిమల యాత్ర బస్సు చాలా సౌకర్యంగా, సుఖవంతంగా ఉంటుందని, ఆర్టీసీ ప్రయాణం సురక్షితం–సుఖవంతం–శుభప్రదమన్నారు. ఈ కార్యక్రమంలో అకౌంట్స్ డిప్యూటీ సూపరెండెంట్ బాబు, కంట్రోలర్, నీలగిరి కిషన్‌రావు, కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రమేష్, మెకానిక్ పండిత్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌కి శుభాకాంక్షలు తెలిపిన అధికారులు ,ప్రజా ప్రతినిధులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా వైద్యాధికారి ప్రమోద్ , డిఆర్డిఓ రఘువరన్ ,జగిత్యాల జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు నాగేందర్ రెడ్డి గారు,కార్యవర్గ సభ్యులు,అధికారులు తదితరులు.

## రూ.300 కోట్లతో రామగుండంలో అభివృద్ధి పనులు

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రూ.300 కోట్లతో రామగుండంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ 18వ డివిజన్ అల్లూరు గ్రామంలో ప్రతిష్ఠించిన గ్రామ దేవతలు బొడ్రాయిని ఎమ్మెల్యే గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రాంత ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని వేడుకున్నారు. కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు మార్క రాజు ఆధ్వర్యంలో బొడ్రాయి ప్రతిష్ఠ నిర్వహించిన సందర్భంగా గ్రామ కమిటీ సభ్యులకు రూ.2.50లక్షల రూపాయలు విరాళం ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండంకు పూర్వ వైభవాన్ని తీసుకు రావడానికి అనేక పరిశ్రమలతోపాటు ఈ ప్రాంతాన్ని వ్యాపార కేంద్రంగా మార్చడానికి అహర్నిషలు పని చేస్తున్నామని అన్నారు. అనంతరం 18వ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి దేవనపల్లి చక్రపాణిని ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలున్నారు.

## పటేల్ క్రికెట్ లీగ్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.



మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం పటేల్ యూత్ ఫోర్సు ఆధ్వర్యంలో నిర్వహించనున్న పటేల్ క్రికెట్ లీగ్ పోటీల పోస్టర్‌ను గురువారం రోజున జగిత్యాల ప్రెస్ క్లబ్ ఆవరణ లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ ఫోరమ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రమేష్ పటేల్ వంగల మాట్లాడుతూ, "క్రీడలు యువతలో సానుకూల ఉత్సాహాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ టోర్నమెంట్ యువకుల ప్రతిభను వెలికితీయటానికి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం , పటేల్ యూత్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ... మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం , పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించబడుతోందన్నారు. ఈ పోటీలు క్రీడాభివృద్ధికి తోడ్పాటుగా, యువతలో ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరి 10, 11, 12 తేదీలలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల గ్రౌండ్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే విజేతలకు నగదు మరియు బహుమతులు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మాజీ డైరెక్టర్ మరియు జిల్లా నాయకులు దావా సురేష్ పటేల్ , జిల్లా బి సి సంఘ నాయకులు ముషిపట్ల లక్ష్మినారాయణ పటేల్ , మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కమిటీ మెంబెర్స్ ఎర్రం చందన్ కుమార్ , పాము సత్యనారాయణ పటేల్ , సిద్ది దశరథం పటేల్ , కౌన్సిలర్లు చుక్క నవీన్ పటేల్ , తోట మల్లికార్జున్ పటేల్ , వర్తక వ్యాపార సంఘం అధ్యక్షులు దీటి అంజయ్య పటేల్ , కల్యాణ మండపం అధ్యక్షులు బండారి రాజుకుమార్ పటేల్ , వేములవాడ సత్రం ఉపాధ్యక్షులు సిరిపురం రాజేశం పటేల్ , జిల్లా ఫోరమ్ ప్రధాన కార్యదర్శి సీపతి శ్రీనివాస్ , జర్నలిస్టులు తోట హన్మయ్య పటేల్ , సంపత్ పటేల్ కరీంనగర్ మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస పటేల్, సుగుణాకర్ పటేల్ , శ్రీనివాస్ పటేల్ , దీటి వెంకటేష్ పటేల్ , తార టెక్ రాచకొండ నాగరాజు పటేల్ , చెట్ల మనోహర్ , జంగిలి శశి , ఏనుగుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోనెసంచులను ప్రభుత్వం తక్షణమే సమకూర్చాలి

బోనకల్: ప్రభాతవార్త:

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే ధ్యాన్య కోలుగోలు కేంద్రంలో గత వారం రోజులుగా గోనెసంచులు కొరతతో ధాన్యం కొనుగోలు నిలిచిపోయిందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి గోనెసంచులను సమకూర్చాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు పారుపల్లి నరసింహారావు డిమాండ్ చేశారు.

## ఖోఖో పోటీలు ప్రారంభం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల జట్టు, కేరళ హైస్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల జట్టు మధ్య గురువారం ఖోఖో మ్యాచ్ జరిగింది. ఇట్టి మ్యాచ్‌ను కేరళ స్కూల్ ప్రిన్సిపాల్ సెనీలా బారీ ప్రారంభించారు. విద్యార్థులు ఉత్సాహంతో ఖోఖో ఆటలు ఆడి తమ ప్రతిభను కనబర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కేరళ హైస్కూల్ కరస్పాండెంట్ ఎంఎ.బారీ, పీఈటీలు వెంకట్‌రెడ్డి గంగాధర్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ భద్రత మాసోత్సవాలు -2025

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని డిపోలో జాతీయ భద్రత మాసోత్సవాలు –2025కార్యక్రమంను కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల డీటీఓ శ్రీనివాస్, కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్, మెట్‌పల్లి డిపో మేనేజర్ దేవరాజ్‌లు రోడ్డు ప్రమాదాల నివారణ, సెల్‌ఫోన్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, చిన్నపిల్లలకు బైక్‌లు ఇస్తే వాళ్లు చేసే ప్రమాదాల వల్ల వాళ్ల తల్లిదండ్రులకు శిక్షణ, డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెలుకువలపై తగు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ డిప్యూటీ సూపరెండెంట్ బాబు, డ్రైవర్లు, గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల టీఎన్జీవోలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా టిఎన్జీవో అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఉద్యోగులు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ బి.సత్య ప్రసాద్ ని కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులం దరం ఇలాగే సమన్వయంతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకొద్దామని, ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీమతి బిఎస్. లత జగిత్యాల ఆర్డిఓ శ్రీ మధుసూదన్ కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు మహమూద్, సాహెబ్ బాబు, రాజేందర్, రాజేశం, రాములు, మమత, శైలజ, ఇంద్రజ, సుగుణాకర్, మధుకర్, హకీమ్, భువనేశ్వర్, హరి ప్రసాద్, మురళి, స్వరూపారాణి, అశోక్ కుమార్, నాగరాజు, కుమారస్వామి, శరత్, కిరణ్,రియాజ్, ప్రదీప్, లక్ష్మణ్, ఉద్యోగులు పాల్గొన్నారు.



# రోళ్ల వాగు ప్రాజెక్ట్ సందర్శించిన ధర్మపురి ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**-గత పాలకుల నిర్లక్ష్యమే రోళ్ల వాగు దుస్థితికి కారణం**

**-రోలవాగు ను మరో కాళేశ్వరం ప్రాజెక్టుల మార్చిన ఘనత వారిది**

**-ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని రోళ్లవాగు ప్రాజెక్ట్ ను గురువారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఇరిగేషన్ అధికారులు, ఫారెస్ట్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం చిల్వకోడూరు,జైన లిఫ్ట్ లను పరిశీలించి రైతులను వివరాలు అడిగి తెలుసుకొని అధికారులతో మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గోదావరి లిఫ్ట్ పై ఆధారపడి సుమారు 15 వేల ఎకరాలకు పైగా ఆయకట్టు సాగుచేయడం జరుగుతుందని,కొన్ని అనుకొని పరిస్థితుల కారణంగా గోదావరిలో నీరు లేకపోవడంతో సాగుకు ఇబ్బంది కలుగుతుందని రైతులు మా దృష్టికి తీసుకురావడం జరిగిందని,దాని నేపథ్యంలోనే రోళ్లవాగును మరియు లిఫ్టను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ,ఇట్టి విషయాన్ని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి దృష్టికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి ఒక టిఎంసి నీటిని విడుదల చేసే విధంగా చర్యలు తీసుకుంటామని,రోళ్ళ వాగు విషయంలో కూడా ఇరిగేషన్ అధికారులు,ఫారెస్ట్ అధికారులు, కాంట్రాక్టర్ మధ్య సమన్వయం లేకపోవడం వల్ల కొంత సమస్య ఏర్పడటం జరుగుతుందని,గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు వ్యక్తిగత ఎజెండా పెట్టుకొని 60 కోట్లతో ప్రాజెక్ట్ ను ప్రారంభించి దాన్ని 140 కోట్లకు తీసుకెళ్లి,రోళ్ల వాగును మరో కాళేశ్వరం ప్రాజెక్ట్ గా మార్చడం జరిగిందనీ,కమీషన్లకు ఆశపడి రిడిజైనింగ్ పేరుతో డబ్బులు దోచుకోవడానికి తప్ప ఇట్టి ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందించాలన్న ఉద్దేశం గత ప్రభుత్వ పాలకులకు లేదని,రోళ్ల వాగు ప్రాజెక్ట్ కి సంబంధించిన కాంట్రాక్టర్ మరియు జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడి త్వరలోనే ప్రాజెక్టును పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని,ఏప్రిల్,మే నెలలో వచ్చే పరిస్థితి జనవరి మొదటి వారంలోనే మనకు ఎదురు కావడం జరిగిందనీ,రైతులకు ఇబ్బందులు కలగకుండా రోళ్ల వాగు ప్రాజెక్ట్ నుండి తాత్కాలిక ప్రాతిపదికన నీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ని కలిసిన టీఎన్జీవో నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి , జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారు మాట్లాడుతూ టీఎన్జీవో ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలాన్ని విజయవంతం చేద్దామని అన్నారు. ఈ కార్యకమంలో టిఎన్జీవో నాయకులు మహమూద్, సాహెబ్ బాబు, రాజేందర్, రాజేశం, రాములు, మమత, శైలజ, ఇంద్రజ, సుగుణాకర్, మధుకర్, హకీమ్, భువనేశ్వర్, హరి ప్రసాద్ అశోక్ కుమార్, నాగరాజు, కుమారస్వామి, శరత్, కిరణ్, ఉద్యోగులు

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన జగిత్యాల టీఎన్జీవోలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి , ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ సంక్షేమ కార్యక్రమాల అమలులో జిల్లా ను ముందు వరుస లో ఉంచుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు మహమూద్, సాహెబ్ బాబు, రాజేందర్, రాజేశం, రాములు, మమత, శైలజ, ఇంద్రజ, సుగుణాకర్, మధుకర్, హకీమ్, భువనేశ్వర్, హరి ప్రసాద్ అశోక్ కుమార్, నాగరాజు, కుమారస్వామి, శరత్, కిరణ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# వృత్తిలో నిబద్ధత,నైపుణ్యం ఉన్నత శిఖరాలకు చేర్చుతుంది

**-ఇంటలిజెన్స్ జగిత్యాల జోనల్ ఇన్స్పెక్టర్ బి. రాజేందర్**

**- ఉత్తమ సేవా పతకానికి ఎంపికైన హెడ్ కానిస్టేబుల్ గంగాధర్‌కు సన్మానం**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :

వృత్తిలో నిబద్ధత,నైపుణ్యం అంకితభావం, సాధించాలన్న బలమైన కోరిక ఎవరైనా ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని ఇంటలిజెన్స్ జగిత్యాల జోనల్ ఇన్స్పెక్టర్ బాజాల.రాజేందర్ అన్నారు.ఇటీవల తెలంగాణ రాష్ట్ర హోమ్ శాఖా ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందజేసే ఉత్తమ సేవా పతకానికి ఎంపికైన ఇంటలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ వావిలాల గంగాధర్ ను గురువారం జిల్లా ఇంటలిజెన్స్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈసందర్భంగా ఇంటలిజెన్స్ జోనల్ సీఐ (జడ్.ఐ) బి.రాజేందర్ మాట్లాడుతూ విధినిర్వహణ, సమాచారాన్ని సేకరించడంలో హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ చురుకుగా వ్యవహరిస్తాడని ఇలాగే మంచి నిబద్ధత, నేర్పుతో వృత్తి ధర్మం నిర్వర్తిస్తూ గంగాధర్ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఇంటలిజెన్స్ ఎస్సై వెంకటయ్య తోపాటు జిల్లాలో పనిచేస్తున్న 15మంది సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# పెన్షనర్లకు ప్రయోజనాలు సత్వరం అందిస్తాం

**- జిల్లా ట్రెజరీ అధికారి సీ.హెచ్.సోఫియా**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



పెన్షనర్లకు ప్రయోజనాలను సత్వరం అందిస్తున్నామని,వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతామని జిల్లా ట్రెజరీ అధికారి సీ.హెచ్.సోఫియా అన్నారు.తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు గురువారం జిల్లా ట్రెజరీ అధికారికి పుష్పగుచ్ఛం అందించి 2025 శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పెన్షనర్స్ అసోసియేషన్ 2025 క్యాలెండర్లను,డైరీలను ట్రెజరీ అధికారి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ట్రెజరీ అధికారి సోఫియా మాట్లాడుతూ పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న హరి అశోక్ కుమార్ ను,వారి సంఘ ప్రతినిధులను అభినందించారు.టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ మా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి 2025 శుభాకాంక్షలు తెలిపామని,సమస్యలను విన్నవించగా సానుకూలంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు అందించాలని,మార్చి 2024 నుంచి రిటైర్మెంట్ అయిన వారికి జీ.పి.ఎఫ్.గ్రాట్యుటీ,కమ్యూటేషన్,లీవ్ సాలరీ,తదితర ప్రయోజనాలు వెంటనే విడుదల చేయాలని,పెన్షనర్స్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని,తదితర డిమాండ్లను సత్వరం పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.జిల్లా ట్రెజరీ అధికారి సోఫియా ఆధ్వర్యంలో ఏ.టి.ఓ.మధు కుమార్, ఎస్.టి.ఓ.గణేష్,అసిస్టెంట్ రవి లు,సమస్త ట్రెజరీ కార్యాలయం సిబ్బంది పెన్షనర్స్ కు,ఉద్యోగులకు ,ఉపాధ్యాయులకు అందిస్తున్న సేవలను హరి అశోక్ కుమార్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,ఉపాధ్యక్షులు వెల్లుల ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్ రావు,నాయకులు ఎం.డి.ఇక్బాల్,సయ్యద్ యూసుఫ్,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,ధర్మపురి యూనిట్ అధ్యక్షుడు కండ్లె గంగాధర్,మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకోబు,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,యాకూబ్ హుస్సేన్,ఎం.డి.జాఫర్,కరుణ,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పోలీసు సేవలకు పథకాలు

సారంగాపూర్ ప్రభాత వార్త :



మండలం లో ని పోలీసు స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తున్న అహ్మద్ మోహినోద్దీన్ ఉత్తమ పోలీసు పథకానికి ఎంపికైనారు జిల్లా లో పోలీస్ శాఖలో సేవలు అందించినదుకు గానూ నూతన సంవత్సర సందర్భముగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సేవ పథకాలకు వివిధ శాఖలలో పని చేస్తున్న రాష్ట్ర పోలీసులకు హోమ్ శాఖ తరపున పలువురిని ఎంపిక చేయగా సారంగాపూర్ మండలం నుండి హెడ్ కానిస్టేబుల్ అహ్మద్ మోహినోద్దీన్ పథకానికి ఎంపికైనారు.

# హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్

చందుర్తి జనవరి 3 ప్రభాతవార్త:

చందుర్తి పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శంకరయ్యను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఉత్తర్వులు జారీ చేశారు, నర్సింగాపూర్ గ్రామంలో జరిగిన ఓ కేసు విషయంలో నిందితుడిని తప్పించాడని ఆరోపణలు ఎదుర్కోనగా ఈ సంఘటనలో పూర్తిస్థాయిలో విచారణ చేపట్టగా అప్పుడు ఎస్ హెచ్ ఓగా పనిచేసిన శంకరయ్య బాధ్యుడంటూ సస్పెండ్ చేశారు, ఈ సంఘటనలో మరో కానిస్టేబుల్ కూడా సంబంధం ఉందని తెలిసింది, ఈ విషయమైన చందుర్తి సీఐ వెంకటేశ్వర్లును వివరణ కోరగా విధుల్లో నిర్లక్ష్యం చేయడం వలనే హెడ్ కానిస్టేబుల్ శంకరయ్య సస్పెన్షన్ కు గురైనట్లు తెలిపారు.

# జగ్గాసాగర్ లో సహకార సంఘం ఏర్పాటుకు వినతి

మెట్ పల్లి, ప్రభాతవార్త:

మండలం లోని జగ్గాసాగర్ గ్రామంలో నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేయాలని అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత,జిల్లా సహకార అధికారికి గురువారం జగిత్యాల లో మెట్ల చిట్టాపూర్ సహకార సంఘం సభ్యులు వినతిపత్రం అందజేశారు.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శ ప్రకారం నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటు, సహకార సంఘాల విభజన కార్యక్రమం పై జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసారు. కాగా ఈ సమన్వయ కార్యక్రమంలో మెట్ల చిట్టాపూర్ ప్రాథమిక సహకార సంఘం పరిధిలోని జగ్గాసాగర్ గ్రామంలో నూతన సహకార సంఘాన్ని కొండ్రికర్ల, కొనరావుపేట, రామలచ్చక్కపేట, ఆత్మ నగర్,ఆత్మకూర్ గ్రామాలతో కలిపి జగ్గాసాగర్ సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ కొమ్ముల రాజుపాల్ రెడ్డి ,సార గంగారెడ్డి,నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్, భోగ గంగాధర్, జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## విద్యార్థులు మంచి ఉత్తీర్ణతను తీసుకురావాలి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్ ఉన్నత పాఠశాల, వేముల కుర్తి ప్రాథమిక పాఠశాల, కస్తూర్బా గాంధీ ఇబ్రహీంపట్నం పాఠశాలలను గురువారం జిల్లా కోఆర్డినేటర్ చిప్ప సత్యనారాయణ, మండల విద్యాశాఖ అధికారి బండారి మధు సందర్శించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనము అమలు తీరును, 10వ తరగతి విద్యార్థుల అభ్యసన స్థాయిలను, ప్రత్యేక తరగతుల నిర్వహణను అలాగే కేజీబీవీ ఉపాధ్యాయులు సమ్మెలో ఉన్న కారణంగా విద్యార్థులకు ఎలాంటి విద్య అభ్యసన నష్టం జరగకుండా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలను డిప్యూటేషన్ పై పంపించి తరగతులను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పూర్తిగా చదువుపై దృష్టి కేంద్రీకరించి రాబోయే పదవ తరగతి పరీక్షలను దృష్టి ఉంచుకొని దానికి అనుగుణంగా ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను శ్రద్ధతో విని మంచి ఫలితాలతో ఉత్తీర్ణులు కావాలని తెలియజేశారు.

## జిల్లా పశుసంవర్ధక కార్యాలయంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు

మెట్ పల్లి, ప్రభాతవార్త:



ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ ఎల్ మనోహర్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి నరేష్ లను జిల్లా కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ మనీషా పటేల్ కొమ్మెర శుభాకాంక్షలు తెలిపారు., ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బద్దం రాజేందర్ రెడ్డి, జిల్లా అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్రీనివాస్,ఉపాధ్యక్షులు డాక్టర్ హిమజ,జాయింట్ సెక్రెటరీ డాక్టర్ అశోక్, డాక్టర్ సంతోష్, డాక్టర్ దివ్య, డాక్టర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు

## చిల్వకోడూరులో ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటు కు వినతి

గొల్లపల్లి ప్రభాతవార్త :



చిలాకోడూరు కేంద్రంగా నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేయాలని కోరుతూ చందోలి ప్యాక్స్ చైర్మన్ గందె వెంకట మాధవరావు జిల్లా అదనపు కలెక్టర్ లత,డిసివో,జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు వినతి పత్రం అందించారు.గ్రామీణ ప్రాంతాల రైతులకు సేవలు మరింత దగ్గర చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం నూతన సహకార సంఘాల ఏర్పాటు కోసం జగిత్యాల జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం లో నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటు గురించి ఫాక్స్ చైర్మన్ల సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చందోలి ప్యాక్స్ చైర్మన్ గందె మాధవరావు చిల్వాకోడూరు కేంద్రంగా లక్ష్మీపూర్, గోవిందుపల్లె,తీర్మలాపూర్, రంగదాముని పల్లి ఐదు గ్రామాలను కలిపి నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేయాలని అధికారులకు విన్నవించారు.

## గల్ఫ్ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

మల్లాపూర్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలో గల్ఫ్ బాధిత కుటుంబానికి విశ్వబ్రాహ్మణ రెండవ సంఘం ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పిప్పోజి శ్రీనివాస్ మాట్లాడుతూ..బాధిత కుటుంబానికి అండదండగా ఉంటామని, తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈయన వెంట కోశాధికారి కులాస రాజా చారి, కొండల్, తుకారాం, నాగయ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మల్లాపూర్ ఎస్ఐని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

మల్లాపూర్,ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలానికి నూతనంగా వచ్చిన ఎస్ ఐ కొసన రాజు ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం సన్మానించారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,ఫిషర్మెన్ మండల అధ్యక్షులు రొద్ద రాజు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మల రాజు,జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి,జిల్లా కిసాన్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్,కాంగ్రెస్ మైనార్టీ నాయకులు యండి జాఫర్ తదితరులు ఉన్నారు..

## నిరుపేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ

-థింక్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఆసరా

ఎండపల్లి,ప్రభాతవార్త:



మండలంలో సామాజిక సేవా కార్యక్రమాలే అజెండా గా, డ్రగ్స్ మహమ్మారిపై యువతను నిరంతరం చైతన్య పరుస్తున్న థింక్ ఫర్ సొసైటీ అధ్యక్షులు మంతెన సంజీవ్ ఆధ్వర్యంలో రాజారాం పల్లి గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు పోడేటి సతీష్ గౌడ్ తల్లి పోడేటి లక్ష్మీ 11వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం 50 మంది నిరుపేద కుటుంబాలకు నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులను థింక్ ఫర్ సొసైటీ ట్రస్టు ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాజారాంపల్లి గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు పోడేటి సతీష్ గౌడ్ ను,గ్రామాల ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మన్నె మనోజ్, రేగుంట అంజి ,ఆరెల్లి విజయ్ కుమార్, థింక్ ఫర్ సొసైటీ ట్రస్ట్ అధ్యక్షులు మంతెన సంజీవ్,తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప ఆలయకమిటి అధ్యక్షులకు సన్మానం

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:




పటణం లోని అయ్యప్ప స్వామి ఆలయం లో ఇటీవల ఆలయ వ్యవస్థపకులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుసరోజమ్మ లు ఆలయ కార్యనిర్వాహక అధ్యక్షులు గా గంగుల వివేక్, ఆలయ కమిటీ అధ్యక్షులు గా దొమ్మటి ప్రవీణ్ లను నియమించడం పట్ల గురువారం పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో వివేక్ ప్రవీణ్ లను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో అంకతి భరత్ కుమార్,ఉజ్జగిరి శ్రీనివాస్, గుజ్జె గంగాధర్ ,అరె రమేష్, బాజవేని వెంకటేష్,కోళిపాక రాజు,ఎలిగేటి కృష్ణా,గంగ శ్రీనివాస్, కోటగిరి తిరుమల్,కోట బుచ్చి గంగాధర్ ,చెపురి రాము,పుప్పాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో అయ్యప్ప పడిపూజ మహోత్సవం

గొల్లపల్లి ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల కేంద్రంలోని కచ్చు కొమురయ్య నారికేల గురుస్వామి(18 సార్లు అయ్యప్ప మాల ధరించిన) స్వగృహంలో అయ్యప్ప స్వామి పడిపూజ భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.పడిపూజలో గొల్లపల్లి గురుస్వాములు బ్రహ్మశ్రీ కట్ట సత్యనారాయణ, గందె వేణు, గందం పరందాములు, అల్లాడి వెంకన్న,తోట్ల లక్ష్మి రాజం,గోపు రాజేష్ గురుస్వాముల పర్యవేక్షణలో గణపతి, గౌరీదేవి, షణ్ముక, అయ్యప్పస్వామికి పూజలు చేశారు. అయ్యప్ప ఉత్సవ విగ్రహానికి దీక్షస్వాములు పూలు, పండ్లు, పంచామృతభిషేకం నిర్వహించారు. 18 సార్లు అయ్యప్ప మాల వేసుకున్న గురు స్వాములను సత్కరించారు మండలంలోని అయ్యప్ప స్వాములు, మహిళలు, గ్రామస్తులు హాజరయ్యారు.గొల్లపల్లి భజన బృందం సభ్యులు సజ్జనపు రవి,పొలుకల రాజ గణేష్, శ్రీ కోటి నీలకంఠం లు పాడిన అయ్యప్ప పాటలు అలరించాయి పేటతుల్లి ఆటలు ఆకట్టుకున్నాయి.కచ్చు కొమరయ్యలక్ష్మి లచే అయ్యప్ప స్వాములకు ,భక్తులకు అన్న ప్రసాదం అందించారు.అయ్యప్ప స్వాములు , మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు



# సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సంగారెడ్డి లో జరిగే సిపిఎం రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ అన్నారు. గురువారం బి.వై. నగర్ అమృత్లాల్ శుక్లా కార్మిక భవనంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ రాష్ట్ర 4 వ. మహాసభల కరపత్రాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పక్షాన , కష్టజీవుల హక్కుల కోసం నిరంతరం పోరాడే సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి జిల్లాలో జనవరి 25 నుండి 28 వరకు నాలుగు రోజులపాటు జరగనున్నాయని ఇట్టి మహాసభల జయప్రదానికి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలందరూ తమ వంతు , ఆర్థిక సహాయ సహకారాలు అందించి మహాసభల విజయవంతం చేయాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కులాలు మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ ప్రజలపై భారాలు మోపుతూ బడా పెట్టుబడి దారి వర్గాలకు ప్రజల సొమ్మును దారా దత్తం చేస్తున్న విధానాలపై నిరంతరం సిపిఎం పార్టీ పోరాటాలు నిర్వహిస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి సంవత్సర మవుతున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నదని అన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ప్రజలను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ సిపిఎం పార్టీ అని అన్నారు. జిల్లాలో కూడా ఇల్లు లేని నిరుపేదల కోసం , రైతులు , నేత కార్మికులతో పాటుగా అన్ని రంగాల కార్మికులు , అన్ని వర్గాల అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనునిత్యం పోరా టాలు కొనసాగిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి , కోడం రమణ , సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ , అన్నల్దాస్ గణేష్ , ఎలిగేటి రాజశేఖర్ , దాసరి రూప , తన్నీరు లక్ష్మీరాజం , సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు




## అయ్యప్ప దేవాలయ చైర్మన్‌గా అనిల్ కుమార్ గౌడ్ నియామకం

ఇల్లంతకుంట , ప్రభాతవార్త:



కరీంనగర్ అయ్యప్ప టెంపుల్ చైర్మన్ గా యాగండ్ల అనిల్ కుమార్ గౌడ్ గురువారం ఎన్నికయ్యారు .మండలములోని రేపాక గ్రామనికి చెందిన అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూగత 35 సంవత్సరాల నుండి అయ్యప్ప స్వామి దీక్ష తీసుకుంటూ దైవ కార్యక్రమాలలో పాల్గొంటున్నట్లు తెలిపారు. తోచిన విధంగా సేవ చేస్తూ దైవ సేవతోపాటు సామాజిక రంగాలలో పాటుగా కళా రంగంలో వివిధ రకాలుగా సేవలందిస్తూ ఎన్నో కార్యక్రమాలలో పాల్గొనడం జరుగుతుందన్నారు . అయ్యప్ప దేవాలయం స్థాపించడానికి ముందు నుండే అయ్యప్ప సేవా ముందున్నట్లు ఆయన అన్నారు . దేవాలయ కమిటీ చైర్మన్ గా స్థానం కల్పించిన మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ మరియు కొండా సురేఖ ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు . వారి సూచనల మేరకు , ఆదేశాల మేరకు భక్తుల అభిప్రాయాలతో మమేకమై దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు .చైర్మన్ గా ఎన్నికైన అనిల్ ను గ్రామస్తులు శాలువాతో సత్కరించారు . ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశం ,సత్యాచారీ ,బాబు ,రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## గురుకుల విద్యార్థినికి కాంస్య పథకం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం నర్మాల గురుకుల పాఠశాల ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కార్తిక 80 మీటర్ల అడిల్స్ విభాగంలో కాంస్య పథకం సాధించినట్లు ప్రిన్సిపాల్ సృజన గురువారము ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండలో నిర్వహించిన సీఎం కప్ పోటీలలో విద్యార్థిని పాల్గొనగా ఆడిల్స్ విభాగంలో కాంస్య పథకంతో పాటు రూ. 10 వేల ప్రైస్ మనీ పొందినట్లు వివరించారు. కాంస్య పథకం సాధించిన విద్యార్థిని ప్రిన్సిపాల్ తోపాటు పీఈటీలు భారతి, స్వర్ణ రాణి లతోపాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు. మునుముందు మరిన్ని పథకాలు విద్యార్థిని సాధించాలని ఆకాంక్షించారు.

## సిఎంఆర్ చెక్కుల పంపిణీ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణంలోని గాంధీనగర్ చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను వార్డు కౌన్సిలర్ గుండ్ల పెల్లి నీరజ గురువారం అందజేశారు. వి.రవళి రూ.12,000, శ్వేత రూ.15,000, లక్ష్మి, రూ.13,500, సీఎం రిలీఫ్ ఫండ్ కు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్ , పంతం శ్రీనివాస్, వార్డు సభ్యులు గడ్డం సుధాకర్, కొమాకుల ఆంజనేయులు, పంతం రవి , కుడిక్యాల మహేశ్ ,గజ్జెల్లి సత్యనారాయణ, పంతం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం వితరణ

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త :



సిరిసిల్ల పట్టణంలోని సుందరయ్య నగర్ లోని నిరుపేద కుటుంబానికి చెందిన బురాని మన్ కౌర్ అనారోగ్యంతో మృతి చెందగా గురువారం వార్డ్ కౌన్సిలర్ కల్లూరి రాజు బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్,కొక్కుల నర్సయ్య,కోడూరి మల్లేశం,బింగి శ్రీధర్,బొల్లి అంబదాస్,లింగంపెల్లి దేవయ్య,కుల్ల శ్రీనివాస్, గాజుల శంకర్,అయిల ప్రవీణ్, దాసరి భూమయ్య, జగిత్యాల మల్లేశం, కొండి రాజు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



ట్రాఫిక్ రూల్స్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని సిరిసిల్ల ఏ ఏంవిఐ రజిని అన్నారు. జాతీయ రోడ్డుభద్రత మాసోత్సవం లో భాగంగా రెండవ రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారిని సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారిని రజనీదేవి కార్యాలయంలో వాహన వినియోగ దారులకు ట్రాఫిక్ నిబంధనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏ ఏంవిఐ మాట్లాడుతూ వాహనము నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పాటించాలన్నారు. రోడ్డు భద్రతప్రతి ఒక్కరి బాధ్యత. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి నిబంధనలు పాటించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వాహన దారులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

ఇల్లంతకుంట , ప్రభాతవార్త:



మండలములోని రామోజీపేట ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలందరికీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ శర్మ గురువారం ఏక రూప దుస్తులు అందించారు . స్వంత ఖర్చులతో పాఠశాలలో చదివే 30 మంది విద్యార్థులకు అందించామని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొమ్ము రమేష్ బి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు హాజరై దుస్తుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం పాఠశాలలో అందరూ ఒకే విధంగా సమాన స్థాయిలో ఉండాలని దుస్తుల పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు . ధనం అందరికీ ఉంటుంది కానీ దానం చేసే గుణం కొందరికే ఉంటుందని , ప్రభుత్వ బడి అంటే అమ్మ ఒడి అని , అలాంటి బడికి సేవ చేయడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. పాఠశాల చైర్మన్ శోభారాణి, మరియు ఉపాధ్యాయులు వేణు, సంపత్, లావణ్య, నిర్మల, ఊర్మిళ , మరియు గ్రామస్తులు సుధాకర్ శర్మ ను అభినందించారు.

## బాల్య స్నేహితునికి అపన్న హస్తం

గంభీరావుపేట, ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాల్య స్నేహితుడికి స్నేహితులంతా కలిసి గురువారం అపన్న హస్తం అందించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసెల గూడెం కాలనీకి చెందిన నర్సింలు గత నెల రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. చికిత్స నిమిత్తం రూ. 50 వేలు ఖర్చు కాగా, ఆర్థిక స్థితిని గమనించి యంగ్ లైన్స్ క్లబ్ కు చెందిన మిత్రులు తమ వంతు ఆర్థిక సహాయంగా రూ.15 వేల నగదు తో పాటు 25 కెజీల బియ్యం అందించారు. ఎస్ఎస్సి 20032004 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థులు దాదాపు 20 ఏండ్ల నుండి సామాజిక సేవలో ముందుండి, అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఆశయ్యగారి చంద్రశేఖర్ గౌడ్ సంఘ సభ్యులు హమీద్, ప్రసాద్, నందు, దేవేందర్, భాస్కర్, అజయ్,శంకర్, నాంపల్లి, తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన



**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** గ్రామైక్య సంఘాల సభ్యులు "ఆరోగ్య మహిళ"ను సద్వినియోగం చేసుకోవాలిజిల్లా కలెక్టర్ పమేలా సత్పతిగ్రామైక్య సంఘాల సభ్యులు ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. తిమ్మాపూర్ మండలంలోని ముక్తపల్లి గ్రామ పంచాయితీ ఆవరణలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ క్యాంపును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. క్యాంపు నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించి రిజిస్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహిళలతో మాట్లాడుతూ 45 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. గ్రామంలోని ప్రతి మహిళకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు జరగాలని, ఆ దిశగా గ్రామ సంఘాల సభ్యులు అవగాహన తీసుకురావాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే కాకుండా మారుమూల గ్రామాల్లోనూ క్యాంపులు నిర్వహించి ఆరోగ్య మహిళ పరీక్షలు చేయాలని వైద్య ఆరోగ్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వ్యాధి నిర్ధారణ అయిన వారిని గుర్తించి వైద్య సహాయం అందించాలని తెలిపారు. ఈ క్యాంపులో జిల్లా కలెక్టర్ హిమోగ్లోబిన్ పరీక్ష చేయించుకున్నారు. అంగన్వాడీ కేంద్రం సందర్శన ముక్తపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా సందర్శించారు. పిల్లల హాజరు, నమోదు రిజిస్టరును పరిశీలించారు. బోధిస్తున్న సిలబస్ గురించి అంగన్వాడీ టీచర్ ను అడిగారు. సరఫరా అవుతున్న పోషకాహారం పరిశీలించారు. అంగన్వాడికి పిల్లల హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. గృహ సందర్శనలు చేసి తల్లిదండ్రులకు అంగన్వాడి సేవల గురించి అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీ, బాలింతలకు కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఎంపీడీవో విజయ్ కుమార్, కోఆర్డినేటర్ సనా పాల్గొన్నారు.

## వన్నారం గ్రామ మాజీ సర్పంచ్ పోలాడి రామారావు మృతి

### అంతక్రియల్లో పాల్గొన్న జివిఆర్...



**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వన్నారం గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోలాడి వంశీధర్ రావు తండ్రి మాజీ సర్పంచ్ పోలాడి రామారావు గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, మాజీ సుడా చైర్మన్ జి వి రామకృష్ణారావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారదాసు లక్ష్మణ్ రావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మండల బిఆర్ఎస్ నేతలు అంతక్రియలో పాల్గొని, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఉల్లంపల్లి రోడ్డుకు గ్రహణం వీడేదెప్పుడు?

**పదేళ్ళ పాలనలో ప్రజాప్రతినిధులు చేసిందేమిటి ? ఏండ్ల తరబడి ఎదిరి చూపులు, ఎమ్మెల్యేలు మారుతున్నారు**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :**చిగురుమామిడి మండలంలోని ఉల్లంపల్లి గ్రామం తారు రోడ్డు విషయంలో వివక్షకు గురి అవుతుందా అంటే అవుననే అంటున్నారు గ్రామస్థులు. సంవత్సరాలు మారుతున్నాయి, ఎంతో మంది ఎమ్మెల్యేలు, మండల, గ్రామ ప్రజాప్రతినిదులు మారుతున్నారు కానీ రోడ్డు విషయంలో ఎవరు పట్టించుకోవడం లేదని, ఎన్నికల సమయంలో మాత్రం గ్రామానికి వచ్చి మాయ మాటలు చెప్పి, ప్రేమను వొలక బోసి గెలిచి గద్దెనెక్కి రోడ్డు విషయాన్ని పక్కన పెట్టడం పరిపాటి అయిందని అంటున్నారు. ఇక మండలానికి పెద్ద దిక్కు అయిన ఉన్నత ప్రజాప్రతినిధులు ఎంపిపి, జడ్పీటీసీ లు కూడా ఉల్లంపల్లి రోడ్డు విషయంలో పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామ యువకులు అంటున్నారు. గత 2022-23లో మాజీ ఎమ్మెల్యే ఆగమేఘాల మీద శిలాఫలకం వేసి చేతులు దులుపుకున్నారు. ఎదో నామమాత్రంగా మట్టిని రోడ్డుపై పోయించి వదిలి వేశారు. కనీసం ప్రస్తుత పరిస్థితుల్లో అయినా ఉల్లంపల్లి గ్రామానికి తారు రోడ్డు నిర్మాణానికి మోక్షం కలుగుతుందా అని సందేహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని దాదపు అన్ని గ్రామాలకు తారు రోడ్డు సౌకర్యం ఉన్నదని, కేవలం ఒక్క మా గ్రామానికే తారు రోడ్డు సౌకర్యం నోచుకోవడం లేదని, మేము ఏం పాపం చేశామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని, కనీస అవసరాలైన విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు మెరుగు పరచాలని కోరుతున్నారు. నిత్యం విద్యనభ్యసించటానికి గ్రామానికి చెందిన విద్యార్థులు వివిధ గ్రామాలకు వెళ్లవల్సి ఉంటుందని, రాత్రి పగలు తేడా లేకుండా తిరిగి ఇదే రోడ్డుపై నుండి ఇండ్లకు చేరుకోవాల్సి ఉంటుందని గ్రామస్థులు అంటున్నారు. ఇక వర్షాకాలం అయితే తమ బాధలు వర్ణనాతీతం అని ఎన్నో సార్లు ప్రమాదాలు జరిగి అస్పత్రిలో వేలాది రూపాయలు చికిత్స నిమిత్తం వెచ్చించి అప్పుల పాలై ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. చిగురుమామిడి మండలంలో తారు రోడ్డు సౌకర్యం లేని గ్రామంగా ఉల్లంపల్లి గ్రామం చరిత్ర పుటల్లో నిలిచి పోనుంది. చూడాలి ఇంకా ఎన్ని సంవత్సరాలు గడిస్తే గ్రామానికి గ్రహణం వీడుతుందో.



# టీచర్ అవతారమెత్తిన కలెక్టర్



**తిమ్మాపూర్, ప్రభాతవార్త:**తిమ్మాపూర్ మండలంలోని నల్లగొండ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆరవ తరగతి విద్యార్థుల కు గణిత శాస్త్రాన్ని బోధించారు. పిల్లలతో మమేకమై వారిని పలు విషయా లు అడిగి తెలుసుకున్నారు. సిలబస్ గురించిన ప్రశ్నలు వేస్తూ జవాబులు రాబట్టారు. 8వ తరగతి విద్యార్థులను సైన్స్ గురించిన ప్రశ్నలను అడిగారు. విద్యార్థులు సరైన జవాబులు ఇవ్వడంతో ఉపాధ్యాయుల బోధన పట్ల సంతృప్తి చెందారు. నల్లగొండ ప్రభుత్వ పాఠశాలలో బోధన బాగుందని ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థుల సంఖ్యను పెంచాలని, ప్రభుత్వ పాఠశాలకు పిల్లలను పంపేందుకు తల్లిదండ్రులను ఒప్పించాలని సూచించారు.

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని ప్రధానోపాధ్యాయుడికి సూచించారు. పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని, కిచెన్ గార్డెన్ పట్ల ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంఈఓ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారావు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండికి 19 డివిజన్ నేతల

# కృతజ్ఞతలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

కరీంనగర్ పట్టణం 19 డివిజన్ పరిధిలో నాయి బ్రాహ్మణ కుల సంఘ భవనం వద్ద బోర్ వేయించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు స్థానిక నేతలు గురువారం కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 19 డివిజన్ కార్పొరేటర్ ఎదుల్ల రాజశేఖర్, పొన్నాల రాము, ఎడమ సాయికృష్ణ రెడ్డి, అవదుర్తి సాయికుమార్, నాయి బ్రాహ్మణ గౌరవ అధ్యక్షుడు శ్రీరాముల ఎల్లయ్య, సవనపెల్లి ఆనందం, ముత్యాల లక్ష్మాన్, గుంజపడుగు మురళీకృష్ణ, తూముల రవి దొంతి అశోక్, తదితరులు పాల్గొన్నారు

# పట్టుదలతో విజయం సాధించాలి

## బాలగోకులం పిల్లలతో కలెక్టర్



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** పట్టుదలతో విజయం సాధించాలని బాలగోకులం విద్యార్థులకు కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. వెంకట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ఉజ్వల పార్కు సమీపంలో నిర్వహిస్తున్న బాలగోకులం ఆశ్రమాన్ని కలెక్టర్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలతో మాట్లాడుతూ చదువు ద్వారా ఏదైనా సాధించవచ్చుని, ఉన్నత చదువులతో జీవితంలో ఎదగాలని సూచించారు. బాల గోకులంలో పెరుగుతున్న సీనియర్ విద్యార్థులు జూనియర్లకు ఆదర్శంగా నిలవాలన్నారు. టీనేజీలో విద్యార్థులు చెడదోవ పెట్టే అవకాశం ఉందని, అటువంటి మార్గాలని ఎప్పుడూ తిరస్కరించాలని సూచించారు. విద్యార్థులకు సందేశాత్మక చిత్రాలను చూపించాలని, పత్రికలు చదవడం అలవాటు చేయాలని నిర్వాహకులను కోరారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలకు బాల గోకులం విద్యార్థులను పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ పౌండేషన్ చైర్మన్ గంప వెంకట్, నిర్వాహకుడు ఏ.సతీష్, కే.రామ్మోహన్ రావు, కే.రాజేశ్వరి, ప్రతాప్ పాల్గొన్నారు.

# నిషేధాజ్ఞలు పొడగింపు

## సిపి అభిషేక్ మొహంతి



**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో భద్రత కారణాల దృష్ట్యా పారాగ్లైడర్స్, రిమోట్ కంట్రోల్ డ్రోన్స్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఏయిర్ క్రాఫ్ట్ ల వినియోగాన్ని నిషేదించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి,గురువారం తెలిపారు. అదేవిధంగా డిజె సౌండ్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను పొడగించడం జరిగిందని పోలీస్ కమీషనర్ తెలిపారు. సాధారణ పౌరులు, ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను పొడిగించినట్లు వివరించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిషేదాజ్ఞలు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని వెల్లడించారు. పైన పేర్కొన్న సాంకేతిక పరికరాలను ఈ మధ్య కాలంలో వివాహాది శుభకార్యాలు, వివిధ కార్యక్రమాల సందర్భంగా వినియోగించబడుతున్నాయని తెలిపారు. ఉగ్రవాదులు, అసాంఘికశక్తులు వీటిని వినియోగించే అవకాశాలుండటంతో సదరు సాంకేతిక పరికరాల వినియోగాన్ని నిషేదించడం జరిగిందని తెలిపారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డిజె సౌండ్లను వినియోగిస్తున్న విషయం విదితమే. వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ ల వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఎసిపిల అనుమతి పొందాలని సూచించారు. ఏ ఏ ప్రాంతాల్లో ఏమేరకు ఏ స్థాయిలో మైక్ సెట్లు వినియోగించాలో పరిమితులున్నాయని, వాటికి లోబడి వినియోగించుకోవాలని, ముందస్తుగా అనుమతి పొందినట్లైతే వాటిని అనుసరించి భద్రత పరమైన సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటమని స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వ్యక్తులు చేస్తున్న ఆగడాలపై పలు ఫిర్యాధులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మద్యం సేవించి వీధుల్లో, రోడ్లపై అసభ్యపదజాలంతో మాట్లాడుతుడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిం దన్నారు. వారి ఆగడాలకు కళ్ళెం వేయడంతోపాటు ప్రజల భద్రత, రక్షణ కోసం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం ఉందన్నారు. ఐపిసి 188 హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేదాజ్ఞలు ఉల్లఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**మానకొండూర్, ప్రభాతవార్త:**
కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ను, రాష్ట్ర మంత్రులుఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబుకు, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడుని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట యువజ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి ఉన్నారు.

## ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణానికై

# స్థల పరిశీలన

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కేంద్ర హోం మంత్రి ఆదేశానుసారం ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణానికి టీం తో కలిసి రెవెన్యూ సిబ్బంది గురువారం ఎల్ఎండి కాలనీలో స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వైద్యం అందించేందుకు ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టేందుకు కరీంనగర్ జిల్లా చొప్పదండి, కొత్తపల్లి, ఎల్ఎండి కాలనీ, ప్రాంతాలలో స్థల పరిశీలన చేశారు. ఎల్ఎండి కాలనీ పరిసర ప్రాంతంలో క్వార్టర్స్ ప్రాంతాలను పరిశీలించారు మజీద్ నుంచి పోస్ట్ ఆఫీస్ వరకు సర్వే చేపట్టి సంబంధిత ఈఎస్ఐ హాస్పిటల్ టీం కలిసి చేశారు.



కరీంనగర్ వార్త

# నిరుద్యోగులకు ఉచిత టెట్ కోచింగ్

## పోటీ పరీక్షల ఆశావాహులకు విఎన్ఆర్ చేయూత

### ముగిసిన టెట్ ఉచిత కోచింగ్



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** విఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న 350 మందికి బిఈడ్, డీ ఈడ్ అభ్యర్థులకు ఉచిత టెట్ కోచింగ్ అందజేసినట్టు పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్రెడ్డి స్పష్టం చేశారు. గురువారం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ ఉచిత కోచింగ్ ముగింపు సందర్భంగా నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు.. ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు బాసటగా నిలిచేందుకు విఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ నిర్వహించమని తెలిపారు. డిసెంబర్ 04 నుండి 30 రోజుల పాటు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిపుణులైన అధ్యాపకులచే శిక్షణ తరగతులను నిర్వహించమన్నారు. ఈ ఉచిత తరగతులకు ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ మెదక్ అదిలాబాద్ జిల్లాల నుండి పెద్ద ఎత్తున నిరుద్యోగ యువత హాజరై ఉచిత క్లాసులను సద్వినియోగం చేసుకున్నారని తెలియజేశారు.



# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

## సిపి అభిషేక్ మొహంతి

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆ కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుందన్నారు. ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదని స్పష్టం చేశారు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదన్నారు. ఈ ఉత్తర్వులు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమీషనర్ వెల్లడించారు.

## ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు  విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి.. నరేందర్ రెడ్డి



*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

రేపు కొద్ది రోజుల్లో జరుగనున్న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మొదటి ప్రాదాన్యత ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపిస్తే, ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు హెల్త్‌కార్డుల మంజూరుకు కృషి చేస్తానని కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పట్టభద్రులకు భరోసా ఇచ్చారు. గురువారం కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డిలో పలు ప్రైవేట్ విద్యాసంస్థల్లో, కళాశాలల్లో పట్టభద్రులను కలిసి, వారితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రంథలయాలల్లో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగుల సౌకర్యార్థం, ప్రభుత్వం పక్షాన మద్యాహ్న భోజన ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. పట్టభద్రుల సంక్షేమానికి ఉద్యోగుల, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి ఒక విద్యావేత్తగా నిస్వార్థంగా సేవ చేయడానికి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు నరేందర్ రెడ్డి స్పష్టం చేసారు. విద్యారంగ సమస్యల పట్ల అనుభవం ఉన్న వ్యక్తిగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న పట్టభద్రులకు హెల్త్‌కార్డుతో పాటు మినిమం బేసిక్ సాలరీ అమలుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రైవేట్ డిగ్రీ, పిజీ కళాశాలల యజమాన్యాలు పీజు రియంబర్స్‌మెంట్ నిధులు విడుదల గాక, అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, వారి సమస్యల పరిష్కారానికి ఒక పెద్దన్నలాగా, నిధుల విడుదలకు సహాకరిస్తానని ఆయన ఎల్లారెడ్డిలో వెల్లడించారు. నిరుద్యోగ పట్టభద్రుల సమస్యలను నిర్మూలించేందుకు ఒక సద్దుదేశంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలిచానని, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని నరేందర్ రెడ్డి పదే పదే గుర్తు చేసారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఎదుర్కోంటున్న సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. నిరుద్యోగ యువతకు అండగా ఉంటూ, ఉద్యోగ రూపకల్పనలో భాగస్వామ్యం అవుతూ తన వంతు పాత్ర పోషిస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ అమలు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విఎన్ఆర్ ఈ-క్లాసెస్ ద్వారా ఆన్‌లైన్ వీడియో క్లాసెస్, టెస్ట్‌పేపర్లు స్టడీ మెటిరియల్‌ను తన వంతుగా అందజేయడం జరిగిందని, ప్రతి నిరుద్యోగ యువత ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో గ్రంథయాలలో, బిసి స్టడీ సర్కిల్‌లో తన వంతుగా మరిన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తానని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత నిరుద్యోగ యువత కోసం, ప్రతి జిల్లా కేంద్రంలో విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఉచిత కోచింగ్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తానని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. రేపు రానున్న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో మీ అభ్యర్థిగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని నరేందర్ రెడ్డి విజ్ఞప్తి చేసారు.

## పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి.. భాగ్యలక్ష్మి



*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

వరి సాగులో పండించే పంటలలో పొటాష్ తప్పనిసరిగా వాడాలని కరీంనగర జిల్లా వ్యవసాయ అధికారి జొన్నలవాడి భాగ్యలక్ష్మి అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామంలో రైతులు వేసిన వరి పంటలను జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి పరిశీలించి రైతులకు పలు సలహాలు, సూచనలు చేసారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వరిలో సమగ్ర ఎరువుల వాడకంలో కాంప్లెక్స్ ఎరువులు అయిన 20:20:0:13 లాంటి ఎరువులను వాడకూడదని, దీనిలో 13శాతం గంధకం వలన పంటపై సల్ఫైడ్ ఇంజారీ ప్రభావంతో దెబ్బతినడం జరుగుతుందన్నారు. రైతులు అధిక ధర వుందని పొటాష్‌ను వాడడం తగ్గించారని, నాటు వేసిన 30రోజులు లోపు పొటాష్ వేయాలని ఆమె రైతులకు సూచించారు. ఒకే వరి పంట పండించే పొలాల్లో రైతులు ప్రతి యాసంగిలో జింక్ సల్ఫేట్‌ని ఎకరాకి 20కిలోలు, ప్రధాన మడిలో ఆఖరి దమ్ములో తప్పక వేయాలన్నారు. నాటువేసే ముందు నారు ఆకు కోనలు కత్తిరించి నాటలన్నారు. పంటల నమోదు ప్రక్రియలో ఏఈవోలు క్షేత్ర సందర్శన చేసినప్పుడు రైతులు సాగు చేసిన పంటలను సర్వే నెంబర్ల వారిగా వివరములు వారికి తెలియజేయాలన్నారు. దీని అధారంగానే కొనుగోలు కేంద్రాల్లో పంట కొనుగోలు చేస్తున్నారని ఆమె తెలియజేసారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల వ్యవసాయ అధికారి చాడ భూంరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి పొద్దుటూరి సతీష్, రైతులు మాల చంద్రశేఖర్ రెడ్డి, వంగల వెంకట్ రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

రబీ సీజన్ కు గాను రైతన్నాలకి పెట్టుబడి సాయం కింద రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం హుజురాబాద్ మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇవ్వాల్సిన రైతు భరోసా నిధులను యాసంగి సీజన్ ప్రారంభమైనప్పటికీ ఇప్పటికీ అందించకపోవడం విచారకరమని అన్నారు. ఎన్నికల హామీ ప్రకారం ఎకరాకు సంవత్సరానికి 15 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అందించాలని, అలాగే కౌలు రైతులకు రూ. 15,000 ఇస్తామన్న హామీని కూడా అమలు చేయాలని, వ్యవసాయ కూలీలకు ఏటా 12 వేల రూపాయలు చెల్లిస్తామని చెప్పిన హామీని అమలు చేయాలని, రైతాంగానికి ఎలాంటి కొర్రీలు పెట్టకుండా రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా రుణమాఫీ చేయాలని, అలాగే రైతు సెల్ఫ్ డిక్లరేషన్ పేరుతో కాలయాపన చేయకుండా, షరతులు విధించకుండా (రైతుబంధును) రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో ఒకటి, రెండు పథకాలు తప్ప మిగతావన్నీ అసంపూర్తిగా అమలు చేస్తుందని, సంవత్సర కాలం పూర్తి కాగానే కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల అమలుపై ప్రజల్లో వ్యతిరేకత ప్రారంభమవుతుందని, ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వం మారింది తప్ప ప్రజల బతుకుల్లో ఎలాంటి మార్పులు రాలేదని అన్నారు. జనవరి 25 నుండి 28 వరకు జరపతలపెట్టిన సిపిఎం పార్టీ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వెల్మరెడ్డి రాజిరెడ్డి, హుజురాబాద్ మండల కార్యదర్శి కొప్పుల శంకర్, సైదాపూర్ మండల కార్యదర్శి గుండేటి వాసుదేవ్ లు పాల్గొన్నారు.




హుజూరాబాద్ వార్త



## విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

*వేములవాడ టౌన్, ప్రభాత వార్త:*

విద్యార్థుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అంగూరి రంజిత్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ వేములవాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అంగూరి రంజిత్ మాట్లాడుతూ.... గత పది ఏళ్ల టిఆర్ఎస్ పాలనలో ప్రభుత్వం విద్యార్థులను పూర్తిగా విస్మరించడం జరిగిందని అన్నారు. మధ్యాహ్న భోజనం పథకం ఇంటర్మీడియట్ విద్యార్థులకు అమలు చేస్తామని అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులను మోసం చేసిందని అన్నారు. స్కాలర్‌షిప్‌లు చెల్లించకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు. అందుకే టిఆర్ఎస్ పార్టీని విద్యార్థి లోకమంతా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించడం జరిగింది అన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాంటి విద్యార్థులు మధ్యాహ్నం భోజనం లేకపోవడంతో ఆకలితోనే సాయంత్రం వరకు చదువులు కొనసాగించాల్సి వస్తుంది కావున విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నటువంటి పరిస్థితి ఉంది అన్నారు. వెంటనే ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసి, వారికి చదువులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా స్కాలర్‌షిప్స్, ఫిజ్ రియంబర్స్‌మెంట్ సకాలంలో చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించలేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ డివిజన్ ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు సాయి, కార్యదర్శి రేగుల శివ, ఉపాధ్యక్షులు నవీన్, భారత్, సహాయ కార్యదర్శులు చరణ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు కట్టించాలి

### -- ఎన్‌టిఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్రంలో సాంఘిక, సంక్షేమ గురుకుల పాఠశాల సొంత భవనాల నిర్మాణం చేపట్టాలని ఎన్‌టిఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జమ్మికుంట మండలంలో విలేకరుల సమావేశంలో నవ తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తి అయిన ఇప్పటి వరకు సాంఘిక, సంక్షేమ గురుకుల పాఠశాల సొంత భవనాల నిర్మాణం చేపట్టకపోవడం ప్రభుత్వం వైఫల్యం అని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ పేద విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటూ వారి జీవితాలను తుంగలో తొక్కుతూ రేపటి తరానికి విద్యార్థులకు విద్యను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దానికి నిదర్శనమే ఈ సంవత్సరకాలంలో విద్యారంగా సమస్యల పైన గాని పెండింగ్ లో ఉన్న అద్దె భవనాల బకాయిల చెల్లింపుల గురించి గానీ నూతన భవన నిర్మాణాల గురించి గానీ అసెంబ్లీలో ప్రస్తావించకపోవడమని అన్నారు. ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల గాని విద్యారంగం పైన గాని చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా సొంత భవనాలను నిర్మించి రేపటి తరానికి విద్య రంగాన్ని గొప్ప స్థాయిలో చూపించాలని సూచించారు. ఇకనైనా సొంత భవనాల నిర్మాణం చేపట్టకపోతే రాష్ట్ర స్థాయిలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.

## కమలాపూర్ విద్యార్థి జాతీయ స్థాయి హ్యామర్ త్రో పోటీలకు ఎంపిక

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన మౌటం సంగీత ఈనెల 5న జార్ఖండ్ లో జరిగిన జాతీయస్థాయి హమర్ త్రో కు ఎంపిక కాగా కమలాపూర్ సిఐ హరికృష్ణ రూ. 5 వేల ఆర్థిక సాయం అందించి అభినందనలు తెలిపారు. కమలాపూర్ మోడల్ స్కూల్ లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన సంగీతను పలువురు ప్రోత్సహించి ఆమె అభ్యున్నతి కోసం సహకరించాలని సిఐ విజ్ఞప్తి చేశారు. దీంతో కమలాపూర్ మండలానికే కాకుండా, పాఠశాలకు మంచి పేరు లభిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సంగీతను ప్రోత్సహిస్తూ పలు సూచనలు సలహాలు పాటించాలని కోరారు.

# అభివృద్ధి పథంలో నడిపించి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు కృషి

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

**- 6.2కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

గోదావరిఖని, ప్రభాతవార్త:



గత 25 ఏళ్లుగా పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన రామగుండంను అభివృద్ధి పథంలో నడిపించి పూర్వ వైభవం తీసుకు వచ్చే విధంగా కృషి చేస్తున్నామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ 6వ డివిజన్ సప్తగిరి కాలనీ, ఐబి కాలనీలలో టియుఎఫ్ఐడిసి నిధుల రూ.6.2కోట్లతో చేపట్టనున్న సిసి రోడ్డు, కల్వర్ట్, వరద నీటి కాలువల నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అదనపు కలెక్టర్, రామగుండం నగర ఇన్‌ఛార్జి కమిషనర్ అరుణశ్రీతో కలిసి శంకుస్థాపన చేసిన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని కోరారు. రామగుండం నియోజక వర్గంలో ఏడాది కాలంలో దాదాపు రూ.300 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. మరో రూ.200 కోట్ల విలువైన పనులు టెండర్ దశలో ఉన్నాయని అన్నారు. సుమారు 40వేల కోట్ల రూపాయల అంఛనా వ్యయంతో రామగుండంలో పవర్ ప్రాజెక్టలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సప్తగిరికాలనీ మరోసారి ముంపునకు గురి కాకుండా వరద నీటి కాలువ నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. కాలువలోకి చెత్తచేరకుండా పక్కన పాత్ వే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బాలరాజ్‌కుమార్, నాయకులు పాతపల్లి ఎల్లయ్య, నగర ఎస్ఇ శివానంద్, ఇఇ రామన్, డిఇ హనుమంత్ నాయక్, ఎఇలు చంద్రమౌళి, మీర్ తదితరులున్నారు.

# పన్ను వసూళ్లల్లో వేగం పెంచాలి

**- అదనపు కలెక్టర్, నగర ఇన్‌ఛార్జి కమిషనర్ అరుణశ్రీ**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆర్థిక సంవత్సరం మరో మూడు నెలల్లో ముగియనున్న నేపథ్యంలో పన్ను వసూళ్లలో వేగం పెంచి వంద శాతం వసూళ్లు చేయాలని అదనపు కలెక్టర్, రామగుండం నగర ఇన్‌ఛార్జి కమిషనర్ అరుణశ్రీ నగర పాలక సంస్థ రెవెన్యూ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో పెద్ద మొత్తంలో బకాయిలు ఉన్న ఆస్తి పన్ను చెల్లింపు దారులపై సిబ్బంది దృష్టి సారించారు. తొలుతగా జనవరి 2025 నాటికి లక్షా యాభై వేల రూపాయల పైబడి ఆస్తి పన్ను ఉన్న 7 మంది బకాయిదారుల జాబితా సిద్ధం చేశారు. ఇందులో ఇందిరానగర్‌కు చెందిన మల్లేష్ రూ.3,39,174 (ఇంటి నెంబర్.21-3-111), మార్కండేయకాలనీకి చెందిన డి.విజయలక్ష్మి రూ.2,54,892 (ఇంటి నెంబర్.21-2-19,20), అడ్డగుంటపల్లికి చెందిన రాధాస్వామి సత్సంగ్ రూ.2,54,892 (ఇంటి నెంబర్.18-3-84/1), కల్యాణ్ నగర్‌కు చెందిన నిమ్మ మణెమ్మ రూ.1,89,336 (ఇంటి నెంబర్.18-6-98), మార్కెట్ ఏరియాకు చెందిన మహమ్మద్ ఖాజా అమీనోద్దిన్ రూ.1,70,624 (ఇంటి నెంబర్.19-5-ఎంఎ0006), కృష్ణా నగర్‌కు చెందిన వాల విద్యా సాగర్ రావు, వాల అనిత రూ.1,57,532 (ఇంటి నెంబర్.5-6-140/డి), కల్యాణ్ నగర్‌కు చెందిన వేరుకొండ రాజాసాబ్ గౌడ్ రూ.1,53,880 (ఇంటి నెంబర్.16-10-260) ఉన్నారు. పెనాల్టీతో సహా ఆస్తి పన్ను వెంటనే చెల్లించని పక్షంలో బకాయిదారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడానికి నగర పాలక సంస్థ అధికారులు సన్నాహాలు సిద్ధం చేస్తున్నారు.

## 4న లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఈ నెల 4న శనివారం లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమాధికారి వేణుగోపాల్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అంధుల ఆశా జ్యోతి లూయిస్ బ్రెయిలీ 216వ జయంతిని పురస్కరించుకొని కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం 11గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు, కార్యక్రమంలో దివ్యాంగులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రోడ్లపై వడ్లు పోస్తే కఠిన చర్యలు ఎస్సై రమేష్

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల ప్రజలకు మరియు రైతులకు పొత్కపల్లి పోలీస్ వారి విజ్ఞప్తి రోడ్లపై వడ్లను ఆరబెట్టడం లేదా నేర్పడం వల్ల రోడ్డు ప్రమా దాలు జరిగి ప్రాణాలు పోవడం మరియు తీవ్రమైన గాయాలు అయ్యే అవకాశం కలదు కావున మండలంలోని గుండ్లపల్లి నుంచి గుంపుల గూడెం వరకు మరియు ఓదల నుంచి కొలనూరు వరకు గల డబల్ రోడ్డు అలాగే ఇతర రహదారులపై రైతులు వడ్ల కుప్పలను పోయరాదు మరియు వడ్లను నేర్పకూడదు వడ్ల కుప్పలపై పర్దాలు పరిచి రాళ్లు పెట్టరాదని వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించరాదని ఇలా వడ్లకుప్పలను రోడ్డుపై నేర్పడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతే అలాంటి వడ్ల కుప్పల యజమానులపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపినారు

## పెరాలసిస్ పేషంట్‌కు సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని రాంనగర్‌కు చెందిన పెరాలసిస్ పేషంట్ జ్ఞానవేణి బాలరాజ్‌కు నీడ స్వచ్ఛంద సంస్థ సభ్యులు యూనియన్ బ్యాంక ఉద్యోగి ఎస్.కరణ్, సాహితి హాట్ చిప్స్ నిర్వహకులు ఎలిగేటి సాయి ప్రకాష్ సహాకారంతో గురువారం 25కేజీల బియ్యం, నిత్యవసర వస్తువులు, పండ్లను సంస్థ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ అందజేశారు. పేషంట్ బాలరాజ్‌కు నీడ స్వచ్ఛంద సంస్థ తరుపున అన్ని రకాల సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఎలిగేటి సాయి ప్రకాష్, మంజూల సాయి, సూరజ్ గౌడ్ తదితరులున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని ఉచిత సేవలు

సుల్తానాబాద్ ప్రభాతవార్త :



లయన్స్ క్లబ్ ఆఫ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరిన్ని ఉచిత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని జి ఎల్ టి కోఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక శ్రీవాణి డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కంటి వైద్యులు 150 మంది రోగులకు ఉచిత బిపి, షుగర్ పరీక్షలు చేసిన అనంతరం కంటి పరీక్షలు నిర్వహించగా కొందరికి కంటి శస్త్ర చికిత్స అవసరమని గుర్తించి రోగితో పాటు ఒక సహాయకునికి ఉచిత రవాణా, వసతి సౌకర్యాలను కల్పించి వెంటనే కరీంనగర్ లోని రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు, ప్రతినిధులు మాట్లాడుతూ అందత్వ నివారణలో భాగంగా నిరుపేదలకు అత్యాధునిక వైద్య సదుపాయం అందించాలనే సదుద్దేశంతో కంటిలో శుక్లాలు, దృష్టి మందగించిన వారికి ఉచిత వైద్య శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందని, రానున్న రోజుల్లో ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు కంటి వైద్యులు మాడెక్కర్ భాస్కర్, కొండ వేణుమూర్తి, చిదుర సురేష్, క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, వలస నీలయ్య, మా టేటి శ్రీనివాస్, అశోక్, గజబీంకర్ జగన్, సాంబమూర్తి , నరేందర్, భూ మేష్, సతీష్, వేణు గోపాల్, నరేందర్ రెడ్డి, ప్రశాంత్, తిరుమల్ రావు నేత్ర వైద్య నిపుణులు ప్రభాకర్, కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. విద్యా రంగ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. డిటిఎఫ్ రామగుండం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఉమామహేశ్వర్, రమేష్, అంతర్గాం మండల అధ్యక్ష, కార్యదర్శులు బాలశౌరి రెడ్డి, చంద్రశేఖర్, పాలకుర్తి మండల అధ్యక్ష కార్యదర్శులు దత్తమూర్తి, ప్రకాష్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, రాష్ట్ర కౌన్సెలర్ సుదర్శన్ రెడ్డి, నాయకులు రాంబాబు, మహేందర్, శ్రీనివాస్, రాంచందర్, నాగరాజు తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



## కలెక్టర్, అదనపు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత

గోదావరిఖని, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అడిషనల్ కలెక్టర్ వేణులను అంతర్గాం మండలం పొట్యాల గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎదులాపురం వెంకటేష్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో అందరికీ విజయాలు చేకూరాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

## పోరాట యోధుడు ఎబి బర్దన్

**- సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.




పోరాట యోధుడు ఎబి బర్దన్ అని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ అన్నారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో ఎబి బర్దన్ 9వ వర్ధంతిని సిపిఐ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్, జిల్లా మాజీ కార్యదర్శి గౌతం గోవర్ధన్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ బర్ధన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి మాట్లాడారు. నిరాడంబర జీవితాన్ని అనుభవించిన బర్దన్ మనందరికీ ఆదర్శనీయుడని, ఆయన ఆశయ సాధనలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య, మడికొండ ఓదెమ్మ, బి.కనకయ్య, మార్కపూరి సూర్య, టి.రమేష్ కుమార్, ఎంఎ గౌస్, సిరిసిల్ల మల్లేష్, జైపాల్ రెడ్డి, కల్వల జగన్, రాజేశ్వర రావు, గంగారపు చంద్రయ్య, లక్ష్మినారాయణ, రేణుక, భాగ్య, కొత్తూరు రాజమ్మ తదితరులున్నారు.

## మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్‌లతో సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం హెల్త్ వెల్ నెస్ కేంద్రాలలో పని చేస్తున్న మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్‌లతో సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్నప్రసన్న కుమారీగురువారం సమీక్ష నిర్వహించారు. ఎంఎల్‌హెచ్‌పిల విధులపైన దిశానిర్దేశం చేశారు. సమయ పాలన పాటించాలని, ఓపి శాతం పెంచాలని, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని మానిటరింగ్ చేయాలని, అసాంక్రామిక వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో సంబంధిత ఏరియాలో పర్యవేక్షణ చేయాలని, ఇందులో 10శాతం ఎన్‌సిడి పరీక్షల నాణ్యతను చూడాలని అన్నారు. ఎన్‌డిసిలో మధుమేహం, బిపి కేసులు సక్రమంగా మందులు వాడే వారి శాతం పెంచాలని, ఈ నెల 26లోపు ఎన్‌సిడి స్క్రీనింగ్, ఆభా జనరేషణ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవి సింగ్, డాక్టర్ ఆర్.రాజమౌళి, డాక్టర్ వి.వాణిశ్రీ, డాక్టర్ బి.శ్రీరాములు తదితరులున్నారు.



## నూతన సింగిల్ విండో ఏర్పాటు చేయాలని వినతి

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం ముత్యంపేట, గుడిపేట, సర్వపురం గ్రామాలను కలుపుతూ ముత్యంపేట కేంద్రంగా నూతన సింగిల్ విండో ఏర్పాటు చేయాలని గురువారం జగిత్యాల కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సహకార సంఘాల ఏర్పాటు సమావేశంలో పలువురు అడిషనల్ కలెక్టర్, జిల్లా సహకార అధికారికి వినతిపత్రం అందజేశారు, ప్రభుత్వం నూతన సహకార సంఘాల ఏర్పాటుకు సుముఖంగా ఉన్నందున,మల్యాల సింగిల్ విండో లో కొనసాగుతున్న ఈ గ్రామాలను వేరుచేసి ప్రత్యేకించి ముత్యంపేట కేంద్రంగా సహకార సంఘం ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు, కార్యక్రమంలో మల్యాల ప్యాక్స్ చైర్మన్ రామలింగారెడ్డి వైస్ చైర్మన్ మేక బుజ్జమ్మ లక్ష్మణ్ డైరెక్టర్ సంత ప్రకాష్ రెడ్డి ,ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి పాల్గొన్నారు

## ఘనంగా మీనాక్షి ఆసుపత్రి వార్షికోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌను ప్రభాతవార్త



నగరంలోని మీనాక్షి సూపర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నాలుగో వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆస్పత్రి ప్రారంభించి నాలుగు సంవత్సరాలు గడిచి 5వ సంవత్సరంలోకి అడుగుతున్న సందర్భంగా ఆసుపత్రిలో వార్షికోత్సవ వేడుకలను ఆసుపత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆసుపత్రిలో గతంలో ప్రాణాపాస్థితిలో చికిత్స పొంది బాగా అయిన వారు పాల్గొని మాట్లాడారు తాము కరీంనగర్ లోని పేరుపొందిన ఆసుపత్రులలో ప్రాణపస్థితిలో వెళ్లగా ఎవరు కూడా మమ్మల్ని చేర తీయలేదని మీనాక్షి ఆసుపత్రిని సంప్రదించగానే వారు మమ్మల్ని మానవతా దృక్పథంతో చేరదీయడంతో నేడు మేము ప్రాణాలతో ఉన్నామని దేవుళ్లను మేము చూడలేదని కనిపించే దైవమే మాకు మీనాక్షి ఆసుపత్రి వైద్యులని వారు పేర్కొని ఆనందాన్ని వ్యక్తం చేశారు కొత్తపల్లి మండల పరిధిలోని రెడ్డి రాంపల్లి గ్రామానికి చెందిన కర్కాల లక్ష్మణ్ తాను పడిన ఆవేదనను గుర్తుచేసుకొని తాను బ్రతికి ఉన్నాను అంటే మీనాక్షి వైద్యులు చేసిన చికిత్సలే అని గుర్తు చేశారు ఇలా చాలామంది తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు సామాజిక దృక్పథంతో వైద్య సేవలు అందిస్తున్న వైద్యులను పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రవికుమార్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ సుధీర్ కుమార్ డాక్టర్ సదానందం ఎడ్ల కిషోర్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని కలిసిన తహశీల్దార్

*కట్టంగూర్, జనవరి 2, ప్రభాతవార్త*

కట్టంగూరు మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్ గురువారం నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే వేముల వీరేశం క్యాంపు కార్యాలయంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బొకేను ఎమ్మెల్యే కు అందచేశారు.

## దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కట్టంగూర్ యస్.ఐ. యం.రవీందర్

**కట్టంగూర్, జనవరి 2, ప్రభాతవార్త** జాతీయ రహదారిపై, గ్రామాల్లో చోరీలు జరగకుండా ఉండేందుకు ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని కట్టంగూర్ సబ్ ఇన్స్పెక్టర్ యం.రవీందర్ ప్రజలకు సూచించారు. ఈ మేరకు గురువారం ఆయన మండల కేంద్రంతో పాటు ఐటిపాముల గ్రామాల్లో ప్రజలకు దొంగతనాలపై ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రవీందర్ మాట్లాడుతూ గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే తమకు సమాచారం అందించాలని సూచించారు. అదే విధంగా యువత చెడు అలవాట్లకు, బెట్టింగులకు బానిసలు కాకుండా విద్యా, ఉపాధి అవకాశాలపై దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లోని యువకులు మంచి సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శవంతమైన సమాజానికి పునాదులు



వేయాలని సూచించారు. ఫోన్ వినియోగదారులు తమకు తెలియని యాప్ లోని డౌన్లోడ్ చేసుకోవద్దని, అనవసరంగా ఎవరికి కూడా ఓటీపీ పాస్వర్డు లను చెప్పవద్దని ప్రజలకు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్సై రవీందర్ తోపాటు పోలీస్ సిబ్బంది బండారు సతీష్ గౌడ్, ఏ.శంకర్, బి.నవీన్, మహమ్మద్ జావిద్, స్థానికులు దాసరి యాదగిరి, ఐతగోని మల్లేష్ గౌడ్, జిల్లా యాదయ్య, ఎల్.ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీఎంఆర్ డెలివరీకి అనుమతించాలని కలెక్టర్ కు వినతి

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 2:*



2024 25 ఖరీఫ్ సీజన్ గాను మిల్లర్లు దిగుమతి చేసుకున్న ధాన్యానికి బియ్యం డెలివరీ చేయడానికి ప్రభుత్వం నుంచి అనుమతిప్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ కు జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులు గురువారం కలెక్టరేట్ లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా 2023 24 సంవత్సరంలో జిల్లా మిల్లర్లంతా ఖరీఫ్ సీజన్ కు 100 శాతం సీఎంఆర్ డెలివరీ పూర్తి చేశామని, రబి సీజన్లో కూడా 86 శాతం డెలివరీ పూర్తి చేశామని కొంతమంది మిల్లర్లు 100 శాతం పూర్తి చేసి ఖాళీగా ఉన్నారని కావున 2024 25 వానకాలం సీజన్ కు సంబంధించి ప్రభుత్వం అప్పగించిన ధాన్యాన్ని మర ఆడించి సిఎంఆర్ చేయడానికి మిల్లరు సిద్ధంగా ఉన్నారని అనుమతించాలని వినతిలో కోరారు. అనంతరం జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కలెక్టర్, అదనపు కలెక్టర్ లకు పూల మొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వినతి సమర్పించిన వారిలో నల్లగొండ జిల్లా మిల్లర్స్ గౌరవాధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, అధ్యక్షులు కర్నాటి నారాయణ, జనరల్ సెక్రెటరీ రేపాల భద్రాద్రి రాములు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ జూలకంటి ఇంద్రారెడ్డి, దేవరకొండ తాలూకా అధ్యక్షులు సముద్రాల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## చేపూరి చిన్నయ్య మృతి బాధాకరం ఎమ్మెల్యే బాలు నాయక్

*కొండమల్లేపల్లి, జనవరి 2 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గ్రామీణ సుశ్రుత వైద్యులు చేపూరి చెన్నయ్య ఆకస్మిక మృతి దిగ్భ్రాంతికరమని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్వర్గీయ చేపూరి చెన్నయ్య భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ చేపూరి చెన్నయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారి కుటుంబానికి పార్టీ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారివెంట నాయిని మాధవ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎం ఏ సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎం ఏ కైసర్ ఖాన్, మాజీ జడ్పీటిసి సలహాదారు పసునూరి యుగేందర్



రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్,మాడ్గుల యాదగిరి,మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్,కోట్ల జగదీష్ పటేల్, మంగ్యా నాయక్, డాక్టర్ యేకుల రాజారావు, బొడిగె రమేష్ గౌడ్, రవి నాయక్, యేకుల సురేష్ పట్టణ ప్రముఖులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జానా పరామర్శ

*హాలియా, ప్రభాకర్, జనవరి 2:*




అనుముల మండలం మదారి గూడెం గ్రామానికి చెందిన రిక్కల వాసుదేవరెడ్డి మృతి చెందడంతో గురువారం హాలియాలో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి వాసుదేవరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, మండల అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, నాయకులు బెడుదురు వెంకటరెడ్డి, మల్లారెడ్డి, పోషం శ్రీనివాస్ గౌడ్ , కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**చింతపల్లి,జనవరి2,ప్రభాతవార్త:** చింతపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిఎస్ యుటిఎఫ్ క్యాలెండర్,డైరీని నాంపల్లి సబ్ ట్రెజరీ అధికారి ఐడి ప్రసన్నకుమార్ గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుటిఎఫ్ అధ్యయనం,అధ్యాపనం, సామాజిక స్పృహతో ముందుకు వెళుతూ విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వ బడుల అభివృద్ధికి పాటుపడుతూ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న సంఘం టిఎస్ యుటిఎఫ్ అన్నారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి,యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు కాశిరెడ్డి కృష్ణారెడ్డి,కోట్ల యాదగిరి,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిలివేరు నారాయణ,ముసుగు ఆనంద్‌బాబు, ఉపాధ్యక్షులు వెంకటేశం, స్వర్ణకుమారి, కోశాధికారి స్వామి,ఎఫ్‌డబ్ల్యూఎఫ్ మండల కన్వీనర్ మోహన్, సీనియర్ కార్యకర్తలు దేవకుమార్, శ్రీరాములు, నరసింహ, హనుమంతు, కిషన్‌లాల్, సులేమాన్, ఏడుకొండలు, కృష్ణ, ఉషారాణి, శ్రీలత, సంధ్యారాణి, పాఠశాల ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.



# మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు ఇప్పించండి

## ఎమ్మెల్సీ కవితను కలిసిన మాజీ సర్పంచులు

చందుర్తి,జనవరి02:ప్రభాతవార్త:

ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తమ పెండింగ్ బిల్లులు ఇప్పించాలని మాజీ సర్పంచుల జేఏసీ నాయకులు అన్నారు.గురువారం హైదరాబాదులోని ఎమ్మెల్సీ కవితను తన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న పెండింగ్ బిల్లులు చెల్లించకుండా తమపై కక్ష సాధింపు చర్య సాగిస్తున్నారన్నారు. భవిష్యత్తులో నిర్వహించే కార్యక్రమాలకు మద్దతు తెలిపాలని కోరారు. గ్రామాలలో ప్రజలతో వివిధ పార్టీల, సంఘాల,సామాజిక ఉద్యమకారులచే నిర్వహించే కార్యక్రమాలకు మద్దతు తెలిపాలని ఎమ్మెల్సీ కవితను కోరారు, ఈ కార్యక్రమంలో



అక్కెనపల్లి కరుణాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నమనేని స్వయంప్రభ, జిల్లా అధ్యక్షుడు దుమ్ము అంజయ్య, తదితరులు ఉన్నారు.

## వార్త కథనానికి స్పందన కదిలి వచ్చిన వైద్య బృందం

**- ఇంటింటికి తిరుగుతూ వైద్య పరీక్షలు**

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండల కేంద్రంలో ప్రజలు విష జ్వరాల బారీన పడుతున్న నేపథ్యంలో 'డెంగ్యూ బారీన పడుతున్న కాలనీవాసులు' అనే శీర్షిక గురువారం వార్త జాతీయ దినపత్రికలో కథనం ప్రచూరితం కాగా వైద్య బృందం కదిలి వచ్చింది. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం వెనుకనున్న కాలనీలో మండల వైద్యాధికారి డాక్టర్ వేణు మాధవ్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ కాలనీవాసులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వరపీడితులను గుర్తించి వారి నుంచి రక్తనమూనాలను సేకరించి ల్యాబ్‌కు తరలించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇంటింటా దోమల నివారణకు స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వేణు మాధవ్ మాట్లాడుతూ ప్రస్తుతం కాలనీలో కొంత మంది నుంచి రక్తనమూనాలను సేకరించి ల్యాబ్‌కు తరలించామని, రిపోర్టుల ఆధారంగా వారికి వైద్యం అందిస్తామని తెలిపారు. కాలనీవాసులు వారి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు వృద్ధి చెందే కారకాలు ఏమున్న వాటిని తొలగించాలని అన్నారు. ముఖ్యంగా ఎక్కువ రోజుల నుంచి నిల్వ ఉన్న నీటిని తొలగించాలని సూచించారు. ఇంటి ముందర గుంటల్లో నీరు నిల్వకుండా చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడం జరుగుతుందని, అనారోగ్యంతో బాధ పడే ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవాలని అన్నారు. ఆయన వెంట సూపర్ వైజర్ రశీద్, పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లున్నారు.

## వృత్తిలో నిబద్దత,నైపుణ్యం ఉన్నత శిఖరాలకు చేర్చుతుంది

**ఇంటలిజెన్స్ జగిత్యాల జోనల్ ఇన్స్పెక్టర్ బి. రాజేందర్ ఉత్తమ సేవా పతకానికి ఎంపికైన హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ కు సన్మానం**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



వృత్తిలో నిబద్దత,నైపుణ్యం అంకితభావం, సాధించాలన్న బలమైన కోరిక ఎవరైనా ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని ఇంటలిజెన్స్ జగిత్యాల జోనల్ ఇన్స్పెక్టర్ బాణాల.రాజేందర్ అన్నారు.ఇటీవల తెలంగాణ రాష్ట్ర హోమ్ శాఖా ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందజేసే ఉత్తమ సేవా పతకానికి ఎంపికైన ఇంటలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ వావిలాల గంగాధర్ ను గురువారం జిల్లా ఇంటలిజెన్స్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈసందర్భంగా ఇంటలిజెన్స్ జోనల్ సీఐ (జడ్.ఐ) బి.రాజేందర్ మాట్లాడుతూ విధినిర్వహణ, సమాచారాన్ని సేకరించడంలో హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ చురుకుగా వ్యవహారిస్తాడని ఇలాగే మంచి నిబద్దత, నేర్పుతో వృత్తి ధర్మం నిర్వర్తిస్తూ గంగాధర్ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఇంటలిజెన్స్ ఎస్సై వెంకటయ్య తోపాటు జిల్లాలో పనిచేస్తున్న 15మంది సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతనసంవత్సరంలో భాగంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి కేక్లు కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ తీపిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ 2025 సంవత్సరంలో ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి రాబోవు పరీక్షలలో మంచి ఉత్తీర్ణ తసాధించాలని కోరారు. గతంలో చేసిన పొరపాట్లను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో ప్రతి విద్యార్థి మంచి నడవడితో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు, కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయినిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలసిన నూతన కార్యవర్గ సభ్యులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం లక్ష్మీపూర్ లో గ్రామ ఆదర్శ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంఘం ఎన్నికల్లో గెలుపొందిన నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలువగా నూతన కార్యవర్గాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెరుకు జాన్ నాయకులు సత్తిరెడ్డి పురిపాటి రాజిరెడ్డి వంశి బాబు సంఘం అధ్యక్షులు గర్వందుల గంగన్న ఉప అధ్యక్షులు గుండారపు రాజేష్ ప్రధాన కార్యదర్శి ఆకుల గంగాధర్ కోశాధికారి బండారు స్వామి సంయుక్త కార్యదర్శి గిద్దె రాజ నర్సు తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులయ్యే కాంగ్రెస్‌లో చేరికలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే కాంగ్రెస్ పార్టీలో వివిధ పార్టీల నుంచి చేరుతున్నారని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ 19వ డివిజన్‌కు చెందిన బిఆర్ఎస్, బిజెపి పార్టీకి చెందిన నాయకులు డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లారెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో గురువారం చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

చందుర్తి,జనవరి02: ప్రభాతవార్త :



ఇటీవల లారీ ఢీ కొని ప్రమాదవశాత్తు మృతి చెందిన మల్యాల గ్రామానికి చెందిన సంటి సాత్విక్ (12) కుటుంబ సభ్యులకు గ్రామస్తులు అండగా నిలిచారు.గురువారం గ్రామస్తులు, యువకులు దాతల సహాయంతో రూ.29,600 నగదును సేకరించి బాధిత కుటుంబానికి అందించి మనో ధైర్యాన్ని అందించి అండగా నిలిచారు, ఈ కార్యక్రమంలో నాయకులు కొడగంటి గంగాధర్,బిటుకు లచ్చయ్య, మాందాల అబ్రహం, పాటి సుధాకర్, గొర్రె ఆనందం, లోకోజి సతీష్, మాదం సంతోష్, మ్యకల ఒసెప్, ఎర్ర దేవయ్య, గొంటి ప్రశాంత్, సంటి చింటు,లక్కే బాబు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ విప్ ను కలిసిన తహసిల్దార్

చందుర్తి జనవరి 2 ప్రభాతవార్త :



నూతన 2025 ఆంగ్ల సంవత్స రాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను చందుర్తి తాహాసిల్దార్ సిహెచ్, శ్రీనివాస్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి మొక్కను అందజేశారు, ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడిగా నేదురి రమేష్ నియామకం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడరూరల్ మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నేదూరి రమేష్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు గురువారం నియమిస్తూ నియామక పత్రాన్ని శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా నేదురి రమేష్ మాట్లాడుతూ తన బాధ్యతను నిర్వర్తించడంలో సర్వశక్తుల కృషి చేస్తానని, పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో, అర్థం చేయడంలో తన వంతు పాత్ర పోషిస్తానని పార్టీకి కట్టుబడి పని చేస్తానని అన్నారు తన నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలారాజు కు, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రో0డి రాజు ,మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం గౌడ్, యూత్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్, వేములవాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వకులభరణం శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వేంకట స్వామి, కాశీ గౌడ్, తిరుపతి, జాగిరి సురేష్, నేదూరి రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# సంక్రాంతి లోపు జాతీయ రహదారి ట్రెంచ్ కట్టింగ్ పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ భవన నిర్మాణానికి అనువైన స్థలం ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మందని పట్టణంలో పర్యటించి పురపాలక కార్యాలయానికి స్థలాలను పరిశీలించారు. అనంతరం రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి ట్రెంచ్ కటింగ్ పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంథని పట్టణంలో ఓల్డ్ ఎస్సీ హాస్టల్ ను , పట్టణంలోని అందుబాటులో ఉన్న 26 గుంటల స్థలాన్ని కలెక్టర్ పరిశీలించి పురపాలక భవన నిర్మాణానికి అనువైన చోటు ఎంపిక చేయాలని, త్వరలోనే ఐటి పరిశ్రమల శాఖ మంత్రి చే పురపాలక భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణం పనులపై కలెక్టర్ సమీక్షిస్తూ సంక్రాంతి లోపు ట్రెంచ్ కటింగ్ పనులు పూర్తి చేయాలని, ట్రెంచ్ కటింగ్ లో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తూ పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని, సంక్రాంతి లోపు సంబంధిత భూములను నేషనల్ హైవే అథారిటీకి అప్పగించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మంథని మున్సిపల్ కమిషనర్, ఏ.డి.సర్వే ల్యాండ్ శ్రీనివాసులు, సంబంధిత అధికారులు, తదిత రులు పాల్గొన్నారు.

మంథని వార్త

## మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో లబ్ధిదారులకు చెక్కులు అందజేత

మంథని ప్రభాతవార్త:



మంథని నియోజక వర్గంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, ముఖ్య మంత్రి సహాయ నిది లబ్ది దారులకు మంజూరు అయినా చెక్కులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు గురువారం మంత్రి వ్యక్తిగత సహాయకుడు ఆకుల చంద్రశేఖర్ అందించారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమం లో మంథని నియోజకవర్గంలోని 443 చెక్కుల గాను సీఎంఆర్ఎఫ్ 288 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 155 చెక్కులు మొత్తం రూ. 2.72కోట్లు అందించారు. వీటిలో మంథని మండలం లో కళ్యాణ లక్ష్మి (53), రామగిరి మండలం కళ్యాణ లక్ష్మి (38), ముత్తారం మండలం కళ్యాణ లక్ష్మి (64), లబ్దిదారులకు, అందించారు . అదేవిధంగా మంథని నియోజకవర్గంలోని సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాటారం మండలం (20), మహ ముత్తారం మండలం (11), మహదేవ్ పూర్ మండలం (11), మలహార్ రావు మండలం (40), పలిమెల మండలం (1), మంథని మండలం (75), ముత్తారం మండలం (33), రామగిరి మండలం (36), కమాన్పూర్ మండలం (30), పాలకుర్తి మండలం(4), చెక్కులను అందించారు. మంథని నియోజకవర్గంలోని పలు ఆస్పత్రిలలో అనారోగ్యంతో చికిత్స పొంది సహాయం కొరకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారికి గౌరవ ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు వీరికి ప్రభుత్వం నుండి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయించినట్లు మంత్రి పీఏ తెలిపారు.

## ఉద్యాన ఉత్సవ్ కార్యక్రమానికి కృషి

రామగిరి ప్రభాతవార్త:



ఫ్లవర్ అండ్ హార్టికల్చరల్ ఫెస్టివల్ (ఉద్యాన ఉత్సవ్) కార్యక్రమానికి శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, ములుగు పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, పెద్దపల్లి జిల్లా నుండి వివిధ గ్రామాలకు చెందిన 50 మంది రైతులను పంపించే కార్యక్రమంలో ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పెద్దపల్లి జిల్లా రైతులతో వివిధ పంటల గురించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వరి, పత్తి, మొక్కజొన్నతో పాటు ఉద్యాన పంటలు పండించాలని వారు సూచించారు. జిల్లాలోని కొన్ని గ్రామాలను ఎంచుకొని ఆ గ్రామంలో కూరగాయలు పండించే విధంగా మన ఊరు మన కూరగాయలు కార్యక్రమాన్ని చేపట్ట వలసిందిగా రైతులకు సూచించారు. ఆ గ్రామంలోని పండిన కూరగాయలు ఆ గ్రామ జనాభా కి సరిపడిన తర్వాతనే వేరే గ్రామాలకు, పట్టణాలకు అమ్ముకోవాలని సూచించారు. రానున్న ఆరు నెలల కాలంలో ఈ కార్యక్రమాన్ని కొన్ని గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని విజ్ఞాన కేంద్రము, రామగిరి ఖిల్లా ఈ విషయంలో ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. తదనంతరం రైతులు ఉద్యాన ఉత్సవ కార్యక్రమం, రాష్ట్రపతి నిలయముకు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాళ్లను సందర్శించారు. రైతులు ,శాస్త్రవేత్తల ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. భాస్కర్ రావు ఉద్యాన శాస్త్రవేత్త కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి పెద్దపల్లి జిల్లా, పూలు విలువ ఆధారిత పదార్థాల తయారీ, ఎందు పూలతో వివిధ రకాల ఉత్పత్తులను వాణిజ్యపరంగా రైతులు ఆదాయం పొందుటకు తయారీ విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డాక్టర్. డి. విజయ, కృషి విజ్ఞాన కేంద్రం, ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ హెడ్ డాక్టర్.ఎ. శ్రీనివాస్, ఉద్యాన శాస్త్రవేత్త బి. భాస్కరరావు, విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్. టి. వినోద్ కుమార్ మరియు పెద్దపల్లి జిల్లా నుండి 50 మంది రైతులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబల్ రాములుకు ఉత్తమ సేవా పతకం

**30వేల నగదు రివార్డ్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పతకాలకు ప్రకటించింది. జగిత్యాల జిల్లాలో 8 మంది పోలీసులకు ఉత్తమ సేవా పథకాలకు ఎంపికయ్యారు. పోలీస్ శాఖలోని వివిధ విభాగాలలో పని చేస్తున్న రాష్ట్ర పోలీసులకు (లా అండ్ ఆర్డర్, ఇంటలిజెన్స్, ఎస్బి, ఎస్ ఐ బి, ఐటీ సెల్, సీఐడి) అధికారులు, సిబ్బందిని హోం శాఖ ఎంపిక చేయగా జగిత్యాల డీఎస్పీ కార్యాల యంలో విధులు నిర్వహిస్తున్న రాములు (హెచ్.సి 136 )కు ప్రభుత్వం అందజేసే ఉత్తమ సేవా పతకం తోపాటు రూ. 30 వేల నగదు రివార్డుకు ఎంపికయ్యారు. విధినిర్వహణలో హెడ్ కానిస్టేబుల్ రాములు విధినిర్వహణలో అంకితభావం తో పనిచేస్తుండడం వృత్తిలో నిబద్ధత, ఉత్తమ ప్రతిభ కనబర్చడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం రాములును ఈ పతకానికి ఎంపిక చేశారు. రాములు ఉత్తమ సేవా పతకానికి ఎంపిక కావడం పట్ల జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల డీఎస్పీ రఘు చందర్, జగిత్యాల పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని సీ ఐ లు వేణుగోపాల్, కృష్ణా రెడ్డి, నీలం రవి, రాంనర్సింహరెడ్డిలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్ఎస్ కె ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్లు పంపిణీ

రామగిరి ప్రభాతవార్త :



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని ప్రజలకు ఆర్ ఎస్ కె అవన్న హస్తం వ్యవస్థాపకులు రేండ్ల శారద కుమారస్వామి ఆధ్వర్యంలో దాదాపు 2000 క్యాలెండర్లు సొంత ఖర్చులతో తయారు చేయించి, ఇంటింటికి తిరుగుతూ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఇంటికి క్యాలెండర్ మరియు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఆరోగ్యంగా ఉండాలని, ఈ కొత్త సంవత్సరంలో వారు అనుకున్న రంగాల్లో విజయాలు సాధించాలని కోరారు. అదేవిధంగా గ్రామంలోని ప్రజల కోసం ఎవరికీ ఎలాంటి అవసరం వచ్చినా తమరిని సంప్రదిస్తే ఖచ్చితంగా సహాయ సహకారాలు అందిస్తానని ,ఎల్లవేళలా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఇప్పటికే గ్రామ ప్రజల కోసం, మహిళల కోసం, చదువుకున్న యువత కోసం, స్వయం ఉపాధి పొందే విధంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, వృద్ధులకు, పేదలకు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఇలా చాలా సందర్భాల్లో అనేక రకాల సహాయ సహకారాలు అందించామని గుర్తు చేశారు.

## సీసీ కెమెరాల ఏర్పాటు గురించి అవగాహన

గొల్లపల్లి ప్రభాతవార్త :



సీసీ కెమెరాల ఏర్పాటు గురించి గొల్లపల్లి ఎస్సై చిర సతీష్ ఆధ్వర్యంలో వెనుగుమట్ల గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల గ్రామాన్ని సందర్శించి గ్రామ ప్రజలకు సైబర్ మోసాలు, మత్తు పదార్థాలు, సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ప్రజలు సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని ఎలాంటి ఓటీపీలు బ్యాంకు వివరాలు అపరిచితులకు తెలపవద్దని అన్నారు. యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి ప్రాముఖ్యత, గురించి గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించి వారికి వివరించారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు యువత కలిసి గ్రామంలో పది కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు

## నేషనల్ హైవే పనులను అడ్డుకున్న రైతులు

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలంలోని ఆదివారం పేట భూములలో నేషనల్ హైవే పనుల ను గురువారం రైతులు అడ్డుకున్నారు. నేషనల్ హైవే పనులు త్వరలో ప్రారంభం అవుతున్న క్రమంలో ట్రెంచ్ కొట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలతో రామగిరి తహసిల్దార్ బోర్కర్ రామచంద్రరావు ఆధ్వర్యంలో ఆర్ ఐలు కే మహేష్, రవిశంకర్ లు రామగిరి పోలీసులు వెళ్లగా రైతులు అడ్డుకున్నారు. తమకు నష్టపరిహారం వచ్చేవరకు పనులు జరగనివ్వమని రైతులు అడ్డుకోవడం జరిగింది.

## పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీలోని సెక్టార్ 3 హైస్కూల్‌లో సోషల్ టీచర్‌గా విధులు నిర్వహించిన కుర్షీద్ జహాన్ బేగం గురువారం పదవీ విరమణ పొందారు. ఈ మేరకు పాఠశాల ఆవరణలో ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపిక అందజేసి సేవలను కొనియాడారు. 37 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు సోషల్ టీచర్‌గా, ఎన్విరాన్మెంట్ కార్యక్రమాలు, సోషల్ అవేర్నెస్ కార్యక్రమాలు, మహిళాసాధికార కార్యక్రమాలతోపాటు వృత్తినే దైవంగా భావించి అంకిత భావంతో ఎంతో మంది విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచారని ఎస్‌టియుటిఎస్ ఎం.రాములు అన్నారు. పాఠశాల కరస్పాండెంట్, డిజిఎం పర్సనల్, ఏరియా అధికార ప్రతినిధి అనిల్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందర్ రావు, హెడ్ మాస్టర్స్, యైటింక్లయిన్‌కాలనీ ప్రైవేట్ పాఠశాలల హెడ్ మాస్టర్స్, పూర్వ విద్యార్థులు, స్నేహితులు, బంధువులు, పాఠశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి సీతక్క

ములుగు జిల్లా ప్రభాత వార్త,

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు ధనసరి సీతక్క చేతులమీదుగా ములుగు జిల్లా క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో వార్త దినపత్రిక 2025 క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. గురువారం ములుగు జిల్లా క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ పత్రిక స్థాపన నాటి పరిస్థితులను సింహావలోకనం చేశారు. ఆనాడు 1995లో ఓ నిష్పక్షపాత దినపత్రిక సమాజానికి అనివార్యమైనప్పుడు ఇది ఉద్భవించిందని కొన్నియాడారు. అప్పటిపుంచి ఇప్పటిదాకా ఎన్నెన్నో సంచలనాలకు ఆలవాలమైందని మంత్రి అన్నారు.అనేక సమస్యలకు ప్రజలకి ప్రభుత్వానికి మధ్య వారధిలో పని చేస్తున్నారన్నారు వార్తలో విశ్వసనీయత ఉన్నదనే కోణంలో జర్నలిస్టులు అడుగులు వేయాలని సూచించారు. వార్త దినపత్రిక మరిన్ని విజయాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ వార్త దినపత్రిక యాజమాన్యానికి, వార్త దినపత్రిక ములుగు జిల్లా కుటుంబ సభ్యులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలందించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ములుగు జిల్లా వార్త కుటుంబ సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# అయ్యప్ప దేవాలయంలో మహాప్రసాదం

నర్సంపేట, జనవరి 2, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో మహాప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా తెలిపారు. గురువారం ఆలయ ముఖద్వారం ముందు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 24వ మండల పూజా మహోత్సవాలు నవంబర్ 14 నుండి డిసెంబర్ 26 వరకు మాలాదారస్వాములకు, భక్తులకు మహాన్నదాన ప్రసాద వితరణ, 14 పడిపూజలు, పల్లివేట, పంబా ఆరట్టు నిర్వహించామన్నారు. శబరిమలను మురిపిస్తూ దీపావళి, గురుపౌర్ణమి, సత్యనారాయణస్వామివ్రతం, డిసెంబర్ 21వ రోజు సూర్యయాగం నిర్వహించామన్నారు. జనవరి 1న నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని భక్తులు ఆవుపాలతో స్వామివారికి అభిషేక పడిపూజ మహోత్సవాలు ఘనంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమాల విజయవంతానికి సహకరించిన స్థానిక శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి, పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, బిజెపి నాయకుడు గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, పురపాలక సంఘం చైర్మన్, పాలకవర్గం, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్, రియల్‌ఎస్టేట్ వ్యాపారస్తులు, పోలీసులు, ప్రింట్‌అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలతో పాటు ప్రధాన అర్చకులు ఎంతో సహకారాన్ని అందించారని అదేవిధంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఎంతో శ్రమపడ్డారని వీరందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని ప్రకటించారు.



# డీటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నల్లబెల్లి, జనవరి 2, ప్రభాతవార్త

డెమక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) నల్లబెల్లి మండల కమిటి ఎన్నిక గురువారం జరిగింది. ఆ సంఘం జిల్లా ఎన్నికల అధికారి కొమ్మాలు రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు జరుగగా మండల అధ్యక్షునిగా తూముల రఘువీర్, ఉపాధ్యక్షులుగా బి.రవి, జీ.మంజుల, ప్రధాన కార్యదర్శిగా కందుల గోవర్ధన్, సహాయ కార్యదర్శులు కే.నటరాజ్, బి.నర్సింహ, పీ.కైలాసంలను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ నెల రోజులుగా సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20వేల మంది వారి ఉద్యోగాన్ని రెగ్యులర్ చేయాలని టైమ్‌స్కేల్ వర్తింప చేయాలని శాంతియుతంగా ఉద్యమం చేస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వారిని పట్టించుకోక పోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన అపరిష్కృత సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు పరిష్కరి ంచకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామిని పరిష్కరించడంతో పాటు కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో విద్యనభ్యాసిస్తున్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో డీటీఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, తాత్కాలిక ఉద్యోగులకు అండగా ఉద్యమం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ టీ.మహేందర్‌రెడ్డి, టి.అరుణాదేవి, ఆడిట్ కమిటి కే.చందర్, ఏ.ప్రశాంత్, ఎన్.మనోహరస్వామి, పొన్నం యాకుబ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ప్రధానోపాధ్యాయుడిపై దాడి హేయమైన చర్య

నల్లబెల్లి, జనవరి 2, ప్రభాతవార్త

హైదరాబాద్ పట్టణంలోని తుక్కుగూడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై దాడి హేయమైన చర్య అని డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి కూనమల్ల కొమ్మాలు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని విద్యావనరుల కార్యాలయం ముందు డెమక్రటిక్ టీచర్ ఫెడరేషన్(డీటీఎఫ్) క్యాలెండర్, డైరి ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మండల విద్యాధికారి వసంత చేతుల మీదుగా డైరి, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కొమ్మాలు మాట్లాడుతూ విద్యను భోదించే ఉపాధ్యాయునిపై ఇలాంటి దాడిచేయడం బాధాకరమని దాడికి పాల్పడ్డ ఎంతటి వారిపై అయినా ప్రభుత్వం చట్టరిత్యా కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. దళిత ప్రధానోపాధ్యాయుడిపై దాడి జరిగి పది రోజులు గడుస్తున్నప్పటికి ఇప్పటి వరకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోక పోవడంపై అనేక అనుమానాలకు తావిస్తుందని ఆయన దుయ్యబట్టారు. గౌరవ నీయులైన మేదావి వర్గమైన పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై జరిగిన అవమాన కరమైన సంఘటనకు కారణమైన బాధ్యులపై చర్యలు తీసుకోక పోతే ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమ రూపాన్ని చూడాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ మహేందర్‌రెడ్డి, తూముల రఘువీర్, రవీందర్, గోవర్ధన్, యాకుబ్‌రెడ్డి, నటరాజ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలంటూ ప్రభుత్వ విప్ కు వినతి.

ధర్మపురి ప్రభాతవార్త.

సమగ్ర శిక్ష అభియాన్ ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలంటూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో



గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం అందించారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్ పలు సమస్యల్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సర్వ శిక్ష అభియాన్ ఉపాధ్యాయ ఉద్యోగులకు రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులతో సమానంగా గౌరవ వేతనం ఇవ్వాలని, ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ బాధ్యులు కాశెట్టి రమేష్ , కాశెట్టి శ్రీనివాస్, కనపర్తి సంతోష్ ఉన్నారు.

# ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి...

## ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత

వీణవంక, ప్రభాత వార్త:

ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి, జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ సంయుక్తంగా నిరుద్యోగ యువతకు నిర్వహించే ఉచిత నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆలయ ఫౌండేషన్ స్టేట్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత సూచించారు. డ్రైవాల్, పాల్స్ సీలింగ్ టెక్నీషి యన్, వెల్డింగ్, ప్రాబికేషన్ టెక్నీషి యన్, ఆటో మొబైల్స్, టూ వీలర్, ఫీల్డ్ టెక్నీషియన్, ఎయిర్ కండిషన్ అసిస్టెంట్, ఎలక్ట్రీషియన్, ఎక్స్ వేటర్ ఆపరేటర్, ఆఫీస్ పరేషన్ ఎగ్జిక్యూటివ్ వంటి కోర్సుల్లో శిక్షణ పొందవచ్చాన్నారు. 18 నుంచి 35ఏళ్ల మధ్య వయస్సు ఉండాలన్నారు. రెండు నెలల శిక్షణ, ఆన్‌లైన్ జాబ్, పరిశ్రమ భాగస్వామ్యంతో శిక్షణ, కోర్సు సర్టిఫికెట్ అందిస్తామని అన్నారు. విద్యార్హత లు 8వ తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుకున్నవారు అర్హులని తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజనం ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ కోసం 5 జనవరి 2025 వరకు వాట్సప్ నంబర్లు 9949446802, 9885981959, 91774131075 సంప్రదించాలని సూచించారు. నియోజకవర్గంలోని నిరుపేదలైన నిరుద్యోగ యువతి, యువకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.



# కమలాపూర్ విద్యార్థి జాతీయ స్థాయి హ్యామర్ త్రో పోటీలకు ఎంపిక

## -- రూ. 5000 ప్రోత్సాహక బహుమతి అందజేసిన సిఐ హరికృష్ణ

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన మౌటం సంగీత ఈనెల 5న జార్ఖండ్ లో జరిగిన జాతీయస్థాయి హమర్ త్రో కు ఎంపిక కాగా కమలాపూర్ సిఐ హరికృష్ణ రూ. 5 వేల ఆర్థిక సాయం అందించి అభినందనలు తెలిపారు. కమలాపూర్ మోడల్ స్కూల్ లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన సంగీతను పలువురు ప్రోత్సహించి ఆమె అభ్యున్నతి కోసం సహకరించాలని సిఐ విజ్ఞప్తి చేశారు. దీంతో కమలాపూర్ మండలానికే కాకుండా, పాఠశాలకు మంచి పేరు లభిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సంగీతను ప్రోత్సహిస్తూ పలు సూచనలు సలహాలు పాటించాలని కోరారు.



# ప్రజలకు గ్రామస్థాయిలో ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- గ్రామ పంచాయతీల పని తీరుపై కలెక్టర్ సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ప్రజలకు గ్రామస్థాయిలో ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో గ్రామ పంచాయతీల పని తీరుపై కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే, జాతీయ ఉపాధి హామీ పనులు, గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ, డంపింగ్ యార్డ్, విద్యుత్ సరఫరా పనులు, గ్రామ పంచాయతీ ఎన్నికల సన్నద్ధత వంటి పలు అంశాలపై కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రతీ మండలంలో ఉపాధి హామీ పనుల్లో లేబర్ టర్న్ ఔట్ పెంచాలని, ఉపాధి కార్మికులకు కూలీల చెల్లింపు సకాలంలో జరిగేలా చూడాలని, కూలీల చెల్లింపులు ఎటువంటి సమస్య రావద్దని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణపై మండల పంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రతీ రోజూ గ్రామాలలో జరిగే పారిశుద్ధ్య పనులు తనిఖీలు చేస్తూ సిబ్బంది అటెండెన్స్ వేయాలని, సంక్రాంతి నాటికి పరిస్థితులు మారాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నర్సరీలలో బ్యాగ్ ఫీల్లింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జాతీయ ఉపాధి హామీకింద గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి చెల్లింపులు సంక్రాంతి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజా పాలన ద్వారా ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన ప్రతీ దరఖాస్తు దారుడి ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితిగతి తెలిసేలా ఫొటో యాప్‌లో అప్లోడ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పి సిఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ఎంపిడిఓలు, ఎంపిఓలు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అందించేలా గురుకులాల నిర్వహణ

## మండలంలో రెసిడెన్షియల్ పాఠశాలల పనితీరును తహసిల్దార్లు, ఎం.పి.డి.ఓ.లు పర్యవేక్షించాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:



పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అందించేలా జిల్లాలోని గురుకులాలు , సంక్షేమ హాస్టల్స్ కేజీబీవీలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అధికారులను అదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్ పర్యవేక్షణ పై అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్,తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, కేజీబీవీ లలో విద్యార్థుల సంఖ్య, ఎంత మంది వంట మనుషులు ఉన్నారు, రోజు ఎంత మంది విధులకు హాజరు అవుతున్నారు, పారిశుద్ధ్య సిబ్బంది, పిల్లల ఆరోగ్య సంరక్షణకు చేపడుతున్న చర్యలు, నాణ్యమైన భోజనం , త్రాగు నీటి సరఫరా, తదితర వివిధ అంశాల పై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, ఏకలవ్య మోడల్ స్కూల్స్, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇక నుంచి జిల్లా యంత్రాంగం పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని ప్రతి కేజీబీవి నిర్వహణలో ఆయా మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు, ఎం.పి.డి.ఓ.లు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని బాలికా రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవి లలో మహిళా సిబ్బంది మాత్రమే విధులు నిర్వహించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. రానున్న 15 రోజులలో రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రభుత్వ హాస్టల్స్ లో చదివే విద్యార్థులకు హెల్త్ చెక్ అప్ నిర్వహణకు షెడ్యూల్ తయారు చేయాలని, ప్రతి నెల విద్యార్థులకు చెక్ అప్ జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హాస్టల్స్ లో పిల్లలకు అవసరమైన కనీస సదుపాయాల కల్పన చర్యలు చేపట్టాలని, డార్మెంటరీలో పిల్లల సంఖ్య అనుగుణంగా అవసరమైన మంచాలు, దుప్పట్లు అందుబాటులో ఉండేలా చూడాలని, పిల్లలకు డైనింగ్ ఏర్పాట్లు, హాస్టల్స్ పారిశుధ్య నిర్వహణ పక్కాగా ఉండాలని అన్నారు. పిల్లల అకాడమిక్ సంబంధించి గణితం, సైన్స్, ఆంగ్ల భాష పై అధికంగా శ్రద్ధ పెట్టాలని అన్నారు. కేజీబీవి లోని విద్యార్థులకు ఈ సబ్జెక్టు ఆన్ లైన్ ద్వారా కోచింగ్ అందిస్తున్నామని, మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ సంతాప దినాలు ముగిసిన తర్వాత ఈ కోచింగ్ సౌకర్యాన్ని మిగిలిన రెసిడెన్షియల్ పాఠశాలలకు విస్తరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లోని స్టోర్ రూమ్, క్లీనింగ్ ఏరియా , వంట గది పరిసరాలు సంపూర్ణ పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. గురుకులాలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీ లను పారిశుద్ధ్య పర్యవేక్షణకు ఫార్మాట్ తయారు చేయాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యత అంశంలో రాజీ పడడానికి వీలు లేదని, ఒక సారి వినియోగించిన నూనె మరొక సారి వాడ వద్దని అన్నారు. ఉపాధ్యాయులు కొరత ఎక్కడ ఉన్నా వెంటనే తెలియజేయాలని, పిల్లలు విద్యలో ఎక్కడ వెనుక పడవద్దని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ ప్రకారం సరుకులు సరఫరా చేయని పక్షంలో కాంట్రాక్టర్ ను చేంజ్ చేయాలని అన్నారు. గురుకులాల నిర్వహణ సంబంధించి ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను ఎప్పటి కప్పుడు మండల స్థాయిలో పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్, జిల్లా విద్యాశాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, ఎస్.డి.సి. రాదాబాయి, మండల ప్రత్యేక అధికారులు ఆర్ సి ఓ లు ప్రిన్సిపల్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల బలోపేతానికి కృషి

**జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్**

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త :

మహిళా సంఘాల సంస్థగత నిర్మణానికి సెర్ప్ సిబ్బంది కృషి చేయాలని తద్వారా సంఘాలలో పారదర్శకత పెరుగుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ అన్నారు గురువారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా సమాఖ్య సమావేశ మందిరములో మండల గ్రామ మహిళ సమాఖ్యల సర్వ సభ్య సమావేశాల నిర్వహణ బైలా లో మార్పులు చేర్పులు నాయకత్వ లక్షణాలు మార్పిడి తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది సహకార సంఘాల మాక్స్ ఆక్ట్ చట్టం 1995 ప్రకారం జిల్లా మండల గ్రామ సమాఖ్యలు తమ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర మాక్స్ ఆక్ట్ ప్రకారం ప్రస్తుతం కార్యక్రమాలు నిర్వహించేలా కొన్ని బైలా లో మార్పులు చేయడం జరిగిందని ఇందుకోసం రాష్ట్ర స్థాయిలో శిక్షణ తరగతులు నిర్వహించినారని అట్టి శిక్షణ పొందిన సిబ్బంది ఈరోజు జిల్లా స్థాయిలో ఇవ్వడం జరుగుతుందని శిక్షణ పొందిన సెర్ప్ సిబ్బంది తర్వాత మండల గ్రామ సంఘాలలో ఆడిట్ అయిన తర్వాత అట్టి ఆడిట్ నివేదికలతో బైలా ప్రకారం గ్రామ సంఘాల్లో మండల సమాఖ్యలల్లో సర్వ సభ్య సమావేశాలు నిర్వహించెలా చూడాలని జిల్లా నుండి లేదా మండలాల ప్రత్యేక పరిశీలకుల ఆధ్వర్యంలో కొత్త బైలా ప్రకారం స్వశక్తి సభ్యుల ఈ. సి.సభ్యులు ఆఫీస్ బేరర్ల ఎంపిక కాలపరిమితి నియమాలు నిబంధనలు తదితర అంశాలను అమలు పరిచేలా చూడడం జరుగుతుందని అన్నారు జిల్లా సెర్ప్ ఆదనపు ప్రాజెక్టు డైరెక్టర్ చరణ్ దాస్ శిక్షకులు డిపియం మానిక్ రెడ్డి ఇతర డిపియం లు విజయభారతి మల్లేశం వెంకటేష్ వనజ లతో పాటు అన్ని మండలాల ఎపియంలు డి.యం.జి లు సి.సీ.లు యం.సి.సి.లు జిల్లా సిబ్బంది తదితరులు హాజరయ్యారు



# రోగులకు సక్రమంగా వైద్య సేవలు అందజేయాలి

**రోగుల చికిత్సలలో వైద్యుల నిర్లక్ష్యం చేయవద్దు**

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




ఆసుపత్రులలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్యసికిచ్చలు చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ వైద్యులను ఆదేశించారు జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో లోని మినీ కాన్ఫిడెన్స్ హాల్లో సివిల్ హాస్పిటల్ సూపరిండెంటెండ్ అధికారులతో మరియు ప్రిన్సిపాల్ రివ్యూ మీటింగ్ తీసుకోవడం జరిగింది సివిల్ హాస్పిటల్ లో శానిటేషన్ మరియు కలర్స్ సోమవారం నుండి ఈ నెల లాస్ట్ వరకు పనులు కంప్లీట్ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఎమర్జెన్సీ వార్డులలో ఆక్సిజన్ పైప్ లైన్స్ అందే విధంగా ఏర్పాటు చేయాలని, నర్సింగ్ సిబ్బందికి, పారామెడికల్ సిబ్బందికి బయోమెట్రిక్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూపరిండెంటెండ్ మరియు ప్రిన్సిపాల్ కు ఆదేశించారు అటెండెన్స్ సమయపాలన పాటించాలని బయోమెట్రిక్ ఇంజనీర్ ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ గౌతమ్ రెడ్డి ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ సైఫ్ ఖాద్రి ఇన్చార్జి సూపరిండెంటెండ్ డాక్టర్ సుమన్ ఆర్ ఎం ఓ లు ఎం డి యాకూబ్ పాషా, డాక్టర్ టి విజయ్ రెడ్డి, డాక్టర్ నవీన, డి సి హెచ్ ఎస్ డాక్టర్ రామకృష్ణారెడ్డి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులను గురువారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు (రిషిక పిల్లల హాస్పిటల్, వనిత స్కిన్ క్లినిక్) ఆకస్మిక తనిఖీ చేయడంతో పాటు ఆసుపత్రిలోని వార్డులను ఫార్మసీ రూములను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రుల్లో అందుతున్న సేవలు గురించి ఆరా తీయడం పేషెంట్స్ కు సరైన సౌకర్యాలు కల్పించాలని వారిని ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరాదని, ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించకూడదని, ప్రభుత్వ నిబంధనలకు లోబడి వైద్యం అందించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆసుపత్రి ప్రతినిధులను హెచ్చరించారు. అదే విధంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం పల్లె దవాఖానను తనిఖీ చేశారు. ధర్మారంలో జరుగుతున్న వందరోజుల టీబీ నిక్షయ్ శివిర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. టిబి నిక్షయ్ శివిర్ కార్యక్రమాలు తప్పనిసరిగా చేయాలని వైద్య సిబ్బందికి సూచించడంతో పాటు సమయపాలన పాటించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని, ఒకవేళ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైద్య సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ విజయ్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం నాయక్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్‌వైజర్ అరుణ, టిబి సూపర్‌వైజర్ దేవేందర్ రెడ్డి, ల్యాబ్ సూపర్‌వైజర్ చదువు కిరణ్, ఏఎన్ఎం కవిత తదితరులు పాల్గొన్నారు.